# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in



రిపోర్టర్లు కావలెను
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 262 | హైదరాబాద్ | శుక్రవారం | 08-03-2025 | పేజీలు: 09


## ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో
# ముగిసిన కేసీఆర్ భేటీ

సిద్ధిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో మీటింగ్
మూడు గంటల పాటు సుదీర్ఘంగా సమావేశం
ఏప్రిల్ 27 భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై నేతలకు సూచనలు

**మార్చ్ 7(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:**
సిద్ధిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ముఖ్య నాయకులతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సమావేశం ముగిసింది. మూడు గంటల పాటు సుదీర్ఘంగా భేటీ కొనసాగింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏప్రిల్ 27న తలపెట్టిన భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై పార్టీ నేతలకు కేసీఆర్ సూచనలు చేశారు. అలాగే.. ఎమ్మెల్యే కోటాలో

మిగతా 2వ పేజీలో







ప్రజా భవన్ లో ఈ రోజు అన్ని పార్టీల
## ఎంపీల సమావేశం..

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
అధ్యక్షతన ఉదయం 11 గంటలకు భేటీ
కేంద్రంలో పెండింగ్ సమస్యల సాధన
ఎజెండాగా సమావేశం నిర్వహిస్తోన్న ప్రభుత్వం

02

పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో
## స్వతంత్ర దర్యాప్తు జరిపించాలి

**సుప్రీంకోర్టులో నాగం జనార్ధన్ రెడ్డి పిటిషన్**
**ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత స్పందిస్తాం**



02

## విద్యార్థులను చితకబాదిన పీఈటీపై సస్పెన్షన్ వేటు..

కీసర ప్రభుత్వ పాఠశాలలో
కనికరం లేని ఉపాధ్యాయుడు
విద్యార్థులను కరెంటు వైర్ తో
చితకబాదిన పీఈటి ఆనంద్
విద్యార్థులను
కొట్టిన ఫిజికల్ డైరెక్టర్
ఆనంద్ పై సస్పెన్షన్ వేటు.

02

## గొడగొడ ఏడుస్తున్నా.. కనికరం చూపరా?

14 ఏండ్ల మైనర్ కు పెళ్లి..
ఏడుస్తున్నా ఎత్తుకెళుతున్న అత్తారింటి బంధువులు
కర్ణాటకలో వీడియో వైరల్
నేను వెళ్లనని మారాం చేసిన
పట్టించుకోని పట్టించుకోని తల్లిదండ్రులు
బాలిక తల్లి, వరుడు పై పోలీసుల కేసు నమోదు



02

## జీతాలు పెంచాల్సింది పోయి తగ్గిస్తారా?

సీఎం రేవంత్ రెడ్డిపై
కేంద్రమంత్రి
బండి సంజయ్ విమర్శలు
ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుణపాఠం
చెప్పినా తీరు మారడం లేదు




02

## ఎస్ఎల్ బీసీ టన్నెల్ వద్ద
# ముమ్మరంగా సహాయక చర్యలు



- 14 రోజులు అయిన దొరకని కార్మికుల ఆచూకీ
- క్యాడవర్ డాగ్స్ బృందం టన్నెల్ లోపలికి
- 15 మీటర్ల లోపల ఏదీ దాగున్నా.. క్యాడవర్ డాగ్స్ ప్రత్యేకత

**మార్చ్ 7(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:** కూలిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ రెస్క్యూ ఆపరేషన్ నేటితో 14వ రోజుకు చేరుకుంది. 8 మంది కార్మికుల ఆచూకీ కోసం గాలిస్తున్నారు. క్యాడవర్ డాగ్స్ బృందం టన్నెల్‌లోకి వెళ్లింది. తవ్వేందుకు అవసరమైన సామగ్రిని లోకోమోటర్ తీసుకెళ్లింది. సామగ్రితో పాటు 110 మంది సిబ్బంది లోనికి వెళ్లారు. 15 ఫీట్ల లోపల ఉన్నా గుర్తించడం క్యాడవర్ డాగ్స్ ప్రత్యేకత. అన్వేషణ అనంతరం ఈ బృందం మధ్యాహ్నం టన్నెల్ నుంచి తిరిగి రానుంది. సంఘటనా స్థలిలో పరిస్థితులను నాగర్‌కర్నూల్ కలెక్టర్ పర్యవేక్షిస్తున్నారు.



తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగాం..
## ఎదురులేని శక్తిగా ఎదుగుతాం

ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు
రేవంత్ రెడ్డి పాలనకు రెఫరెండం..
ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో రేవంత్ త్వరలోనే
సెంచరీ కొట్టడం ఖాయం: ఎంపీ లక్ష్మణ్
10 ఏళ్లు పాలించినా బీఆర్ఎస్ కు
ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్యాండిడేట్ దొరకలే

02





## చైల్డ్ ట్రాఫికింగ్ లో కీలక సూత్రధారి అరెస్టు

- వందన అనే మహిళను అరెస్టు చేసిన పోలీసులు
- అహ్మదాబాద్ నుంచి హైదరాబాద్ తీసుకొచ్చి పిల్లల్ని అమ్ముతున్నట్లు గుర్తింపు

**మార్చ్ 7(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:** హైదరాబాద్ నగరంలో కలకలం రేపిన చైల్డ్ ట్రాఫికింగ్ వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. చైల్డ్ ట్రాఫికింగ్ కేసులో కీలక సూత్రధారి వందన అనే మహిళను అరెస్ట్ చేశారు. అహ్మదాబాద్ నుంచి పిల్లల్ని తీసుకొచ్చి హైదరాబాదులో అమ్మినట్లు గుర్తించారు. హైదరాబాదులోని నలుగురు బ్రోకర్లకి నలుగురు పిల్లలని వందన అమ్మినట్లు విచారణలో తేలింది. ఒక్కో బాలురకు ఐదు లక్షల రూపాయలు వసూలు చేసినట్లు సమాచారం. అహ్మదాబాద్ కు చెందిన వందనను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ కు వందనను తీసుకొచ్చి రిమాండ్ చేశారు. దీంతో వందనను 5 రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టును పోలీసులు కోరారు

## ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో
# ముగిసిన కేసీఆర్ భేటీ

**( మొదటి పేజీ తరువాయి )**

ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై నేతలకు పలు సూచనలు చేశారు. దీంతో పాటు.. ఈ నెల 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ భేటీలో చర్చించారు.

ఇదిలా ఉంటే.. ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి మాజీ సీఎం కేసీఆర్ పార్టీ నేతలకు ఎప్పటికప్పుడూ పలు సూచనలు చేస్తూ.. రాబోయే ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. అంతేకాకుండా.. ప్రభుత్వంపై ఎలా పోరాడాలి.. ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ఎప్పటికప్పుడూ నేతలు మాట్లాడుతూనే ఉన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ ప్రశ్నిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం అవుతున్నారు.



# జీతాలు పెంచాల్సింది పోయి తగ్గిస్తారా?

- సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పినా తీరు మారడం లేదు

**మార్చ్ 7(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:** పెంచాల్సిన వేతనాలను తగ్గించడమేంటని సీఎం రేవంత్ రెడ్డిని కేంద్రమంత్రి బండి సంజయ్ అడిగారు. 'ఉద్యోగులకు డీఏలు ఇవ్వరు.. ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు పెంచరా?అని ప్రశ్నించారు. డ్రైవర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు 25 శాతానికి పైగా వేతనాలు తగ్గించడం దుర్మార్గం? ఇది కాంగ్రెస్ ప్రభుత్వ మతిలేని చర్య. నాలుగేళ్లుగా ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు ఎందుకు పెంచడం లేదు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పినా తీరు మారదా? తక్షణమే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలను పెంచండి అని బండి



## ప్రజా భవన్ లో ఈ రోజు అన్ని పార్టీల
# ఎంపీల సమావేశం..

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఉదయం 11 గంటలకు భేటీ
### కేంద్రంలో పెండింగ్ సమస్యల సాధన ఎజెండాగా సమావేశం నిర్వహిస్తోన్న ప్రభుత్వం

**మార్చ్ 7(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:** ఈ రోజు ప్రజా భవన్ లో అన్ని పార్టీల ఎంపీల సమావేశం జరగనుంది. కేంద్ర ప్రభుత్వం వద్ద రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి అన్ని పార్టీల ఎంపీలతో సమావేశం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. డిప్యూటీ సీఎం అధ్యక్షతన భట్టి విక్రమార్క అధ్యక్షతన శనివారం ఉదయం 11 గంటలకు ప్రజాభవన్ లో ఈ సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం వద్ద అపరిష్కృతంగా ఉన్న రాష్ట్రానికి సంబంధించిన వివిధ సమస్యలపై చర్చించనున్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ఎంపీలు రాష్ట్రం పక్షాన పార్లమెంట్‌లో, కేంద్ర ప్రభుత్వం వద్ద మాట్లాడాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రయత్నం చేస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లతో పాటు రాష్ట్రానికి సంబంధించిన ఎంపీలందరిని శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్వయంగా

## పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో
# స్వతంత్ర దర్యాప్తు జరిపించాలి

### సుప్రీంకోర్టులో నాగం జనార్దన్ రెడ్డి పిటిషన్
### ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత స్పందిస్తాం

**మార్చ్ 7(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:**

పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అక్రమాలు చోటుచేసుకున్నాయని స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. గతేడాది డిసెంబరులో బీహెచ్ఈఎల్ అఫిడవిట్ దాఖలు చేసింది. ఎత్తిపోతల పథకానికి సంబంధించి సరఫరా చేసిన యంత్రాలు, తమకు వచ్చిన బిల్లుల వివరాలను అఫిడవిట్‌లో పేర్కొంది. బీహెచ్ఈఎల్ దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొన్న విషయాలు తాము చేసిన ఆరోపణలను నిజం చేస్తున్నాయని నాగం తరపు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు తెలిపారు. ప్రభుత్వ టెండర్‌లో మూడో వంతు కూడా బీహెచ్ఈఎల్‌కు చెల్లించలేదని అఫిడవిట్‌లో చెప్పిన అంశాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. బీహెచ్ఈఎల్ దాఖలు చేసిన అఫిడవిట్, దానికి నాగం జనార్దన్ ఫైల్ చేసిన రిజాయిండర్‌లను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు. అయితే, ఈ వ్యవహారానికి సంబంధించి తెలంగాణ హైకోర్టులో మూడు పిటిషన్లు కొట్టివేశారని, మరికొన్ని పెండింగ్‌లో ఉన్నాయని మేఘా సంస్థ తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అక్రమాలు జరిగాయని స్పష్టంగా కనిపిస్తున్నందున వెంటనే దర్యాప్తునకు ఆదేశించాలని నాగం తరపు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ న్యాయస్థానాన్ని కోరారు. సవివరంగా వాదనలు విన్న తరువాత నిర్ణయం తీసుకుంటామని ధర్మాసనం స్పష్టం చేసింది.

# గొడగొడ ఏడుస్తున్నా.. కనికరం చూపరా?

- 14 ఏండ్ల మైనర్ కు పెళ్లి..
- ఏడుస్తున్నా ఎత్తుకెళుతున్న అత్తారింటి బంధువులు
- కర్ణాటకలో వీడియో వైరల్
- నేను వెళ్లనని మారాం చేసిన పట్టించుకోని తల్లిదండ్రులు
- బాలిక తల్లి, వరుడు పై పోలీసుల కేసు నమోదు

**మార్చ్ 7(ప్రజాక్షేత్రం), నేషనల్ బ్యూరో:**

మన దేశంలో బాల్య వివాహాలపై ఎన్ని చట్టాలు తెస్తున్నా ఎక్కడో ఒక చోట మైనర్లకు బలవంతపు పెళ్లిళ్లు చేస్తూనే ఉన్నారు. పేదరికం, నిరక్షరాస్యత, అభద్రతా భావం తదితర కారణాలతో కొందరు తల్లిదండ్రులు తమ కుమార్తెలకు చిన్నతనంలోనే బలవంతంగా పెళ్లి చేసిన అత్తారింటికి సాగనంపుతున్నారు. తాజాగా కర్ణాటక లోనూ ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. 14 ఏళ్ల బాలికను 29 ఏళ్ల వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేశారు. పెళ్లి తర్వాత అత్తారింటికి వెళ్లేందుకు నిరాకరించిన బాలికను భర్త భుజాలపై ఎత్తుకుని వెళ్లాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

హోసూర్ జిల్లా తొట్టమంజు పర్వత ప్రాంతంలోని తిమ్మతూర్ గ్రామానికి చెందిన 14 ఏళ్ల బాలిక స్థానికంగా ఉన్న పాఠశాలలో ఏడవ తరగతి వరకూ చదివింది. చదువు ఆపేసి ఇంటిపట్టునే ఉంటోంది. అయితే, బాలికకు పెళ్లి చేయాలని తల్లిదండ్రులు నిర్ణయించారు. ఈ క్రమంలో తమ సమీప బంధువు అయిన 29 ఏళ్ల వ్యక్తికి ఇచ్చి బలవంతంగా పెళ్లి చేశారు. మార్చి 3వ తేదీన బెంగళూరులో ఈ పెళ్లి జరిగింది. పెళ్లి తర్వాత దంపతులిద్దరినీ స్వగ్రామానికి తీసుకొచ్చారు. అయితే, అత్తారింటికి వెళ్లడం



ఇష్టం లేని బాలిక.. అక్కడి నుంచి పారిపోయి అమ్మమ్మ ఇంటికి చేరింది.

దీంతో బాలిక తల్లిదండ్రులు చిన్నారికి నచ్చజేప్పే ప్రయత్నం చేశారు. అయినా బాలిక వినిపించుకోలేదు. ఎంత చెప్పినా వినకపోవడంతో భర్త, అత్తారింటి బంధువు ఒకరు బాలికను భుజాన వేసుకుని తమతో పాటు తీసుకెళ్లిపోయారు. బాలికను భుజంపై వేసుకొని వెళ్తున్న దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ వీడియో చూసిన పోలీసులు రంగంలోకి దిగారు. బాలిక తల్లి, చిన్నారిని బలవంతంగా వివాహం చేసుకున్న వ్యక్తి, మరో వ్యక్తిపై కేసు నమోదు చేశారు. బాలిక ప్రస్తుతం తన అమ్మమ్మ, తాతయ్యల వద్ద ఉంది.

బాల్య వివాహాల నిషేధ చట్టం 2007 నవంబరు 1న అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం చిన్నతనంలో వివాహం చేసినా, ప్రోత్సహించినా రెండేళ్ల జైలుశిక్ష, రూ.లక్ష జరిమానా, లేదంటే రెండూ విధించవచ్చు. నిబంధనలు ఇంత కఠినంగా ఉన్నా కూడా రాజస్థాన్, యూపీ, మధ్యప్రదేశ్, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, బీహార్, ఏపీ, తెలంగాణ సహా తదితర రాష్ట్రాల్లోని మారుమూల ప్రాంతాల్లో బాల్యావివాహాలు జరుగుతూనే ఉన్నాయి.

# ఉద్యోగులకు ఇన్ఫోసిస్ షాక్

- నెలలో పదిరోజులు ఆఫీసుకు రావాల్సిందే
- కీలక ఆదేశాలు జారీ చేసిన టెక్ కంపెనీ

**మార్చ్ 7(ప్రజాక్షేత్రం), నేషనల్ బ్యూరో:** కోవిడ్ మహమ్మారి కాలంలో, టెక్ కంపెనీలతో పాటు చాలా సంస్థలు తమ ఉద్యోగులకు వర్క్‌ఫ్రమ్‌హోమ్ విధానం ద్వారా పని చేయించుకున్నాయి. అయితే, మహమ్మారి తగ్గి రెండు మూడేళ్లు గడుస్తున్నా.. ఇప్పటికీ చాలా మంది ఉద్యోగులు ఇంటి నుంచి పని చేయడానికే మొగ్గు చూపిస్తున్నారు. ఇదిలా ఉంటే, చాలా ఐటీ కంపెనీలు తమ ఉద్యోగుల్ని ఆఫీసులకు రప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి.తాజాగా, దేశంలో రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ అయిన ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఉద్యోగుల నెలలో 10 రోజులు ఆఫీస్





నుంచి పని చేయాలనే ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని బుధవారం చెప్పింది. కొత్త హాజరు వ్యవస్థని అమలు చేయనుంది. దీని ప్రకారం ఉద్యోగులు ప్రతీ నెల నిర్దేశించిన రోజుల పాటు కార్యాలయం నుంచి పనిచేయాలి.

## విద్యార్థులను చితకబాదిన
# పీఈటీపై సస్పెన్షన్ వేటు..

- కీసర ప్రభుత్వ పాఠశాలలో కనికరం లేని ఉపాధ్యాయుడు
- విద్యార్థులను కరెంటు వైర్ తో చితకబాదిన పీఈటి ఆనంద్
- విద్యార్థులను కొట్టిన ఫిజికల్ డైరెక్టర్ ఆనంద్ పై సస్పెన్షన్ వేటు.

**మార్చ్ 7(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:**

:విద్యార్థులకు క్రమశిక్షణ సంస్కారం నేర్పాల్సిన ఫిజికల్ డైరెక్టర్ విద్యార్థులపై విరుచుకుపడ్డాడు. మేడ్చల్ జిల్లా కీసర ప్రభుత్వ పాఠశాలలో పీఈటీ ఆనంద్ అరాచకం సృష్టించాడు. ఒంట్లో బాగా లేదన్నా వినకుండా 8 మంది విద్యార్థినిలను పీఈటీ చితకబాదాడు. 8వ తరగతి చదువుతున్న ప్రణతి, వైశాలి, కావ్య, నవ్య, చరణ్య, అర్చన, బ్లెస్సీ, కీర్తనలను గేమ్స్ పీరియడ్‌లో ఆటలు ఆడేందుకు విద్యార్థినిలు రాలేదని.. ఏ మాత్రం కనికరం లేకుండా కరెంట్ వైర్‌తో చితకబాదాడు



పీఈటీ ఆనంద్..

అనంతరం ఇంటికి వచ్చిన విద్యార్థినులకు జ్వరం రావడంతో తల్లిదండ్రులు గమనించారు. ఒంటి పై గాయాలు చూసి పేరెంట్స్ షాక్‌కు గురయ్యారు. జరిగిన విషయం తెలుసుకొని ఆడపిల్లలపై కరెంట్ వైర్ తో కొట్టడం పట్ల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో.. స్కూల్ వద్ద గొడవకు దిగారు. కాగా.. తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నారని పీఈటీ విషయం తెలుసుకుని స్కూల్‌కు డుమ్మా కొట్టారు. ఈ ఘటనపై జిల్లా విద్యాధికారి స్పందించాలని తల్లిదండ్రులు డిమాండ్

## తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగాం..
# ఎదురులేని శక్తిగా ఎదుగుతాం

### ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు రేవంత్ రెడ్డి పాలనకు రెఫరెండం..
### ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో రేవంత్ త్వరలోనే సెంచరీ కొట్టడం ఖాయం: ఎంపీ లక్ష్మణ్
### 10 ఏళ్లు పాలించినా బీఆర్ఎస్ కు ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్యాండిడేట్ దొరకలే

**మార్చ్ 7(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:**

ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు రేవంత్ రెడ్డి పాలనకు రెఫరెండం అని బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ తెలిపారు. డబుల్ ఎమ్మెల్సీ గెలిచాం.. డబులింజన్ సర్కార్ ఖాయం అన్నారు. తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగాం.. ఎదురులేని శక్తిగా ఎదుగుతామన్నారు. బీజేపీ చేసేదే చెప్తుంది, చెప్పింది చేస్తుందన్నారు. రాబోయే కాలంలో బీజేపీ గెలుపు కోసం పూర్తిగా ప్రణాళికబద్ధంగా ముందుకు పోతామన్నారు. రేవంత్ రెడ్డికి ఇంటి పోరు, హైకమాండ్ పోరు, ప్రజల హోరు తగలిందని ఆయన విమర్శించారు. తెలంగాణలో పాలన పడకేసి, పట్టు సాధించుకోలేక ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారు.. ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో రేవంత్ రెడ్డి త్వరలోనే సెంచరీ కొట్టడం ఖాయం అని ఎద్దేవా చేశారు. కనీసం మంత్రి వర్గ విస్తరణ లేదు, ఎమ్మెల్సీల ఫైనల్ లేదు.. మిణుకు మిణుకు మంటూ కాంగ్రెస్ కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తోంది అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

ఇక, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రయత్నం చేశాయని ఎంపీ లక్ష్మణ్ చెప్పారు. తెలంగాణలో విద్యావంతులు, మేధావులు, టీచర్లు మార్పు కోరుకుంటారన్నది స్పష్టం అవుతోంది.. రాహుల్ గాంధీ అబద్దాల ప్రచారం ప్రజలు నమ్మడం లేదు.. సకాలంలో జీతాలు ఇవ్వలేని పరిస్థితి తెలంగాణలో ఉంది అని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికలను రేవంత్ రెడ్డి సాధారణ ఎన్నికలుగా మార్చారు.. ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తుంటే రేవంత్ ఎదురు దాడి చేస్తున్నారు.. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది.. రాష్ట్రంలో మేం అధికారంలో లేము.. అయినా రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.. బీజేపీలో సామాన్య కార్యకర్త సైతం జాతీయ అధ్యక్షుడు అయ్యే అవకాశం ఉందని రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ వెల్లడించారు.



# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**మార్చ్ 7(ప్రజాక్షేత్రం), నేషనల్ బ్యూరో:**

పసిడి ప్రియులకు శుభవార్త.. వరుసగా రెండో రోజు బంగారం ధరలు తగ్గాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడిపై రూ.330,22 క్యారెట్లపై రూ.300 తగ్గింది. ఈ రోజు హైదరాబాద్ మార్కెట్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,900గా ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.87,160గా నమోదైంది. మరోవైపు వెండి ధరలు మాత్రం షాకిస్తున్నాయి. రెండు రోజుల నుంచి వరుసగా వెండి ధర పెరుగుతోంది. నిన్న రూ.1000 పెరగగా.. నేడు మరో రూ.100 పెరిగింది. దీంతో




శుక్రవారం బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ.99,100గా ఉంది. ఇక తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి రూ.1,08,100గా కొనసాగుతోంది

# కిడ్నాప్ కు గురైన బాలుడి గుర్తింపు

- చాలెంజ్ గా తీసుకున్న పోలీసులు
- నార్కట్ పల్లి మండలం మాండ్ర గ్రామానికి చెందిన సీతారాములు ఎత్తుకెళ్లినట్లు గుర్తింపు
- బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

**మార్చ్ 7(ప్రజాక్షేత్రం), తెలంగాణ బ్యూరో:** నల్లగొండ ప్రభుత్వ అస్పత్రిలో ఈ నెల 4 వ తేదీన కిడ్నాప్‌కు గురైన బాలుడిని టూటౌన్ పోలీసులు సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకుని టూటౌన్ పోలీసులకు మార్గదర్శనం చేస్తూ చేధించారు. ఎస్పీ పవార్ తెలిపిన వివరాల ప్రకారం... బాలుడి తల్లి షమీమున్నీసా మూడేళ్ల నుంచి తన భర్త మహ్మద్ అహ్మద్, తన ఇద్దరు పిల్లలు.. కొడుకు అబ్దుల్ రహ్మాన్ (3), కూతురు అలీన (5) లతో కలిసి నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నివాసం ఉంటున్నారు. ఆమె భర్త పెయింటింగ్ పనికి వెళ్తూ కుటుంబ అవసరాలు తీరుస్తున్నాడు. ఈ నెల 4వ తేదీన సాయంత్రం 4 గంటలకు బాలుడు అబ్దుల్ రహ్మాన్ ఆసుపత్రి ఆవరణలో ఐస్ క్రీమ్ బండి దగ్గర ఆడుకుంటుండగా నార్కట్‌పల్లి మండలం మాండ్ర గ్రామానికి చెందిన రాపోలు సీతారాములు (40) ఆ బాలుడిని మచ్చిక చేసుకుని మాయమాటలు చెప్పి, కిడ్నాప్ చేసి తీసుకుపోయాడు. బాలుడు కనిపించకపోవడంతో తల్లిదండ్రులు చుట్టు పక్కల వెతికారు. అయినా ఆచూకీ లభించకపోవడంతో నల్లగొండ టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.నేరస్తున్ని పట్టుకుని విచారించగా అతని చిన్నమ్మ కూతురు ముద్దముల అరుణకు ముగ్గురు కూతుర్లు జన్మించారని, మగ సంతానం లేకపోవడంతో ఆమె కోసం బాలుడిని కిడ్నాప్ చేసినట్టు ఒప్పుకున్నాడు. నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలలో బాలుడు గత కొద్ది రోజుల నుంచి ఆడుకోవడం గమనించి అతడిన కిడ్నాప్ చేసినట్లు తెలిపాడు. అనంతరం ఆ బాలుడిని తన చిన్నమ్మ కూతురు



అరుణకు ఇచ్చినట్లు చెప్పాడు. దాంతో పోలీసులు అరుణ నుంచి బాలుడిని తీసుకుని తల్లిదండ్రులకు అప్పగించారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును 24 గంటల్లో చేధించిన టూటౌన్ పోలీసులను నల్లగొండ ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అభినందించారు.

# పంచాయతీ కార్మికుల వేతనాల కోసం బడ్జెట్ లో ప్రత్యేక నిధులు కేటాయించాలి

ఎంపిడీఓకు వినతి తిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మిక సిబ్బంది.

ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీలను అమలుపరచాలి

కనీస వేతనం 26వేలు ఇస్తాము అన్న మాట నిలబెట్టుకోవాలి.

మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలి...

పెద్దేముల్ మండల కార్మిక యూనియన్ అధ్యక్షుడు పి.అంబరయ్యా వెల్లడి.



**పెద్దేముల్ మార్చ్ 7(ప్రజాక్షేత్రం):**

రాబోయే బడ్జెట్ సమావేశాల్లో పంచాయతీ కార్మికుల వేతనాల కోసం, బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని పెద్దేముల్ మండల పంచాయతీ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు పి అంబరయ్య ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు శుక్రవారం ఎంపీడీవో జర్నప్పకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోయే బడ్జెట్ సమావేశాల్లో, రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు చెల్లించాలని పేర్కొన్నారు. వేతనాల చెల్లింపుకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయించే విధంగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లాలని ఎంపీడీవో జర్ణప్పకు వినతిపత్రం అందజేయడం జరిగిందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలలో వివిధ రకాల పారిశుద్ధ్య పనులు చేస్తూ, గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు సేవలు అందిస్తున్న పంచాయతీ కార్మికుల శ్రమను గుర్తించి.. ప్రభుత్వ ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా కార్మికులకు వేతనాలు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మకమైన ప్రకటనతో, పంచాయతీ కార్మికుల కుటుంబంలో ఆనందోత్సవాన్ని నింపింది. కానీ ప్రభుత్వం జనవరి నుంచి ఇప్పటివరకు రెండు నెలల వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబాన్ని పోషించలేక, అప్పుల పాలవుతూ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కార్మికులకు కనీస వేతనం 26వేలు అందించే విధంగా కార్యాచరణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో పేరుకుపోయిన మురికిని, ప్రతిరోజు తమ ప్రాణాలను లెక్కచేయకుండా ఎప్పటికప్పుడు చెత్త చెదరని తొలగిస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న మా శ్రమకు తగిన జీతాలను ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నో ఏళ్ల నుండి తక్కువ జీతాలకు ఊరి ఉడియం మొత్తం చేస్తూ.. చాలి చాలని జీతాలతో కుటుంబాలను పోషించుకుంటున్నాము. ప్రభుత్వం మా సేవలను గుర్తించి మమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా నియమిస్తూ.. తగిన జీతభత్యాలను చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఈ సందర్భంగా ఎంపీడీవో జర్ణప్ప మాట్లాడుతూ.. తప్పకుండా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని భరోసానిచ్చారు.

# తెలంగాణలో బిజెపికి అధికారం రావడం పక్కా

**చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి.**



**చేవెళ్ల మార్చి 07(ప్రజాక్షేత్రం):**

కరీంనగర్నిజామాబాద్అదిలాబాద్ మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ విజయాన్ని కైవసం చేసుకున్న బిజెపి బలపరచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సి. అంజిరెడ్డి, ఉమ్మడి మెదక్ నిజామాబాద్అదిలాబాద్ కరీంనగర్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో ఘనవిజయం సాధించిన శ్రీ మల్క కొమరయ్య గార్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ విజయంతో ఉపాధ్యాయ మరియు పట్టభద్రులకు బిజెపిపై ఉన్న అపారమైన విశ్వాసం,నమ్మకం మరింత బలపడింది. బిజెపికి సదా అండగా నిలిచిన తెలంగాణ పట్టభద్రుల, ఉపాధ్యాయ కుటుంబానికి, నిత్యం శ్రమించిన పార్టీ కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ రెండు ఎమ్మెల్సీ విజయాలతో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ఎంత బలపడుతుందో అర్థమవుతుంది. రాబోయే రోజుల్లో కచ్చితంగా తెలంగాణలో అధికారం రావడం పక్క అని చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి అన్నారు.

# తాండూర్ డివిజన్ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ నియామకం

జాతీయ బీసీ సంఘం పెద్దల చేతుల మీదుగా నియామక పత్రం అందుకుంటున్న మాజీ ఎంపిటిసి

ఇంత గొప్ప బాధ్యతను నాకు అప్పగించిన బీసీ సంఘం పెద్దలందరికీ ఎల్లప్పుడు రుణపడి ఉంటా

బీసీల సాధికారత కోసం నిరంతరము పోరాటం చేస్తాము.. మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ వెల్లడి

**పెద్దేముల్ మార్చ్ 7(ప్రజాక్షేత్రం):** తాండూర్ డివిజన్ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శిగా మంబాపూర్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు శ్రీనివాస్ ను నియమిస్తూ జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ శుక్రవారం హైదరాబాద్ లోని బిసి భవన్ లో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. నాకు ఇంత గొప్ప అవకాశాన్ని కల్పించిన జాతీయ బీసీ సంఘం నాయకులందరికీ, మండల పరిధిలో ఉన్న బీసీ సంఘం నాయకులకు.. యువకులకు ప్రతి ఒక్కరికి ఎల్లప్పుడూ కృతజ్ఞత కలిగి ఉంటానని పేర్కొన్నారు. భవిష్యత్తులో బీసీల హక్కుల కోసం, సాధికారత కోసం అలుపెరుగని పోరాటం చేస్తానని అన్నారు. నా పైన విశ్వాసం ఉంచి కార్యదర్శిగా నియమించిన బీసీ సంఘం పెద్దలు ఆర్ కృష్ణ , కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త కోహీర్ రాజు, రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్, బీసీ మహిళ అధ్యక్షురాలు మధులత, శ్రీనివాస్ చారి, మహిళా తాండూర్ డివిజన్ అధ్యక్షురాలు అనిత, ఉపాధ్యక్షురాలు మంజుల, నరసమ్మ, కార్యదర్శి జగదీశ్వరి, యాలాల్ మండల అధ్యక్షులు లక్ష్మణ చారి, యువ నాయకులు శ్రీనివాస్, అరుణ్ రాజ్, విజయ్ కుమార్, ఫయాజ్, రాములు తదితరులు పాల్గొన్నారు.



# పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి



తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ వెల్లడి

మూడో రోజు ప్రశాంతంగా ఇంటర్ పరీక్షల నిర్వహణ

పరీక్ష కేంద్రం వద్ద పోలీసుల 144 సెక్షన్ అమలు

మూడో రోజు పరీక్షకు ఐదుగురు విద్యార్థుల గైర్హాజరు

పరీక్ష కేంద్రం నిర్వాహకులు అన్వర్ వెల్లడి

**పెద్దేముల్ మార్చ్ 7(ప్రజాక్షేత్రం):**


పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాలైన మౌలిక వసతులు.. త్రాగునీరు, పరుగుదొడ్లు, పరీక్ష కేంద్రంలో చీకటి లేకుండా విద్యార్థులకు విద్యుత్ దీపాలు ఉండే విధంగా చూసుకోవాలని.. అదేవిధంగా పరీక్షల సమయంలో విద్యార్థులకు ఆకస్మికంగా ఏవైనా ఇబ్బందులు కలిగినట్లయితే, వెంటనే వైద్యం అందించే విధంగా మెడికల్ సిబ్బంది కూడా ప్రతిరోజు పరీక్ష కేంద్రం వద్ద ఉండేలా తగు జాగ్రత్తలు పాటించాలని, విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించాలని పెద్దేముల్ మండల తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ పరీక్షల నిర్వాహకులకు ఆదేశించారు. శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూడవరోజు పరీక్షలు రాస్తున్న ఎగ్జామ్ సెంటర్ ను తాహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. విద్యార్థులు సంవత్సర కాలం పాటు ఎంతో కష్టపడి చదివి నేర్చుకున్న ప్రతి అక్షరాన్ని పరీక్షలో అమలుపరచాలని ఆయన సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా, ప్రశాంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకొని, పరీక్షలు బాగా రాయగలను అనే పాజిటివ్ ఆలోచనతో, దృఢ సంకల్పంతో విద్యార్థులు పరీక్షలు రాయాలని స్పష్టం చేశారు. దీంట్లో భాగంగా, మూడో రోజు జనరల్ మరియు ఒకేషనల్ కు సంబంధించి మొత్తం 227 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా, 225 అంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మిగతా 5 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాక గైర్హాజరు అయ్యారు అని పరీక్షల కేంద్ర నిర్వాహకులు అన్వర్ వెల్లడించారు.

పోలీసుల సేవలు అమోఘం.. ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్. పరీక్షలు ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా, 8 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకొని పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతంలో 144 సెక్షన్ పకడ్బందీగా అమలు పరుస్తూ, పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా.. కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసి, విద్యార్థులకు భద్రత కల్పిస్తున్న పోలీసుల సేవలు ఎంతో గొప్పవని, భావి భారత పౌరుల కోసం తమ వంతు సహకారాన్ని అందిస్తూ.. చాలా చక్కగా విధులు నిర్వర్తిస్తూ.. రక్షణ కల్పిస్తున్న పోలీస్ సిబ్బంది సేవలు అద్భుతం అని తాహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ కొనియాడారు.

# పసివాడి కోసం స్పందించిన బుయ్యని హృదయాలు

**మాస్టర్ వశిష్ట చికిత్సకు రూ.50వేల ఆర్థిక సాయం**

**అందజేసిన ఆర్బీఓఎల్ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎండీ సరళా రెడ్డి దంపతులు**



**తాండూర్ మార్చ్ 7(ప్రజాక్షేత్రం):** అరుదైన కాలేయ వ్యాధితో బాధపడుతున్న పసివాడి కోసం తాండూరుకు చెందిన కాంగ్రెస్ నాయకులు, ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, ఎండీ బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి దంపతులు స్పందించారు. బాలుడు చికిత్స కోసం రూ. 50వేల ఆర్థిక సాయం అందజేశారు. వివరాల్లోకి వెళితే... యాలాల మండలం సంగెం గ్రామానికి చెందిన శివకుమార్, భానుప్రియ దంపతుల కుమారుడు వశిష్ఠ (9నెలలు), అరుదైన కాలేయా వ్యాధి( బైలేరియా అట్రేసై)తో బాధడుతున్నాడు.

వ్యాధి నుంచి బాలుడిని కాపాడుకోవాలంటే కాలేయ మార్పిడి చేయాలని వైద్యులు నిర్ధారించారు. బాలుడుకు కాలేయాన్ని అందించేందుకు తండ్రి శివకుమార్ ముందుకు వచ్చారు. చెన్నైలోని ఓ ఆసుపత్రిలో నిర్వహించే చికిత్సకు రూ. 22లక్షలు ఖర్చు అవుతోంది. పేదరికంలో ఉన్న దంపతులు అంతమొత్తంలో ఖర్చు చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం విషయం తెలుసుకున్న ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, ఎండీ బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి దంపతులు తండ్రి శివకుమార్ కు రూ. 50వేల ఆర్థిక సాయం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు పెద్దలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, నాయకులు స్పందించి బాబు వైద్యం కోసం తోచినసాయం అందించాలి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా శ్రీనివాస్ రెడ్డి దంపతులు అందించిన సాయానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు రొంపల్లి సంతోష్ కుమార్, జోషి వికాస్, విద్యావేత్త పర్యాద రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# ముస్లిం కుటుంబానికి వాసుపల్లి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేత

**విశాఖ,దక్షిణం,మార్చి 07(ప్రజాక్షేత్రం):** దక్షిణ నియోజకవర్గ పేదల ఆపద్బాంధవుడు వాసుపల్లి గణేష్ కుమార్ నిర్విరామ సేవ కార్యక్రమంలో భాగంగా ఆశీలమెట్ట కార్యాలయంలో ముస్లిం వధువు కి ఐదువేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో తనపై ఎంతో ప్రేమ అభిమానాలు చూపించే ముస్లిం మైనారిటీలకు ఎప్పుడు అండగా ఉంటానని వెల్లడించారు.మహమ్మద్ సలీం రషీద బేగం కుమార్తె వివాహ వేడుకలకు వాసుపల్లిని ఆహ్వానించారు. ఈ మేరకు ఒక్కటి కాబోతున్న పర్వీణ్(షాహిన్),మహమ్మద్ సుభాని జంట నిండు నూరేళ్లు దాంపత్య జీవితాన్ని సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించాలి.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ విశాఖ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి రామానంద్, జిల్లా సెక్రటరీ అమ్మాజీ, 30వ వార్డ్ అధ్యక్షుడు దశమంతక మాణిక్యాలరావు, 35వ వార్డ్ అధ్యక్షుడు ఆలూపన కనకా రెడ్డి, 39వవార్డ్ అధ్యక్షుడు ముజుబ్ ఖాన్,42వవార్డ్ అధ్యక్షుడు భీశెట్టి ప్రసాద్,లింగం శ్రీను,అరుగుల రాజు, వాసుపల్లి రాజు కోరాడ సురేష్, నౌషద్, వేణు,బుల్లెట్ రవి, తమ్మినేని శ్రీను,రోజా, రమణి,అజయ్, చింతకాయల వాసు, రాంరాజు తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్ట ఆలయానికి టీటీడీ తరహాలో ట్రస్ట్ బోర్డు

ట్రస్టు బోర్డు ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదంయాదగిరిగుట్టకు టీటీడీ తరహాలో స్వయంప్రతిపత్తి

రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోనికి ఆలయం

**యాదగిరిగుట్ట మార్చి 07(ప్రజాక్షేత్రం):**

శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. యాదగిరిగుట్టకు టీటీడీ తరహాలో స్వయం ప్రతిపత్తి రానుంది. ఆలయం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉండనుంది. యాదగిరిగుట్ట ఆలయానికి ట్రస్ట్ బోర్డు, పదవీకాలం, నిధులు, ఉద్యోగ నియామకాలు, బదిలీలకు సంబంధించిన సర్వీస్ రూల్స్, ఈవోగా ఏ స్థాయి అధికారి ఉండాలనే వివరాలను మంత్రివర్గంకు నోట్ రూపంలో అందించారు. దేవాదాయ శాఖ చట్టం1987లోని చాప్టర్ 14 కింద ఈ దేవస్థానాన్ని చేర్చారు. ఈ మేరకు అసెంబ్లీలో చట్టసవరణ చేయనున్నారని సమాచారం. యాదగిరిగుట్ట దేవస్థానానికి ఈవోగా ఐఏఎస్ అధికారిని, లేదంటే అదనపు కమిషనర్, ఆపై స్థాయి అధికారిని నియమించాలని మంత్రివర్గానికి సమర్పించిన నోట్ లో పేర్కొన్నారు. బోర్డుకు చైర్మన్ తో పాటు 10 మంది సభ్యులను నియమిస్తారు. ఇందులో ఒకరు ఫౌండర్ ట్రస్టీ కాగా, తొమ్మిది మందిని ప్రభుత్వం నామినేట్ చేస్తుంది. ఎక్స్అఫీషియో సభ్యులు కూడా ఉంటారు.



# వెల్మకన్నె గ్రామంలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**గట్టుప్పల్ మార్చి 07(ప్రజాక్షేత్రం):**



గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు ముఖ్యమంత్రి, ఎంపీ,ఎంఎల్ఏ,వివిధ రకాల అధికారులుగా,ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహేష్ గారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకను వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపకరిస్తాయన్నారు.తదనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు స్వప్న మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పారిజాత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ లో బకాయి వేతనాలను వెంటనే

# రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి

**చెన్నారావుపేట మార్చి 07(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర పిలుపులో భాగంగా శుక్రవారం రోజు చెన్నారావుపేట ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటూ కి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం సిఐటియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బ దాసి అశోక్ మాట్లాడుతూ వివిధ పంచాయతీలలో బకాయి వేతనాలు మూడు నెలల నుండి ఏడు నెలల వరకు బకాయి పడ్డాయని రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు ప్రతి నెల ఒకటవ తారీఖున ప్రభుత్వ ఉద్యోగుల వలెవేతనాలు చెల్లిస్తామని చెప్పినప్పటికీ వేతనాలు చెల్లించబడలేదు రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన వేతనాలు వెంటనే చెల్లింపులు చేయాలని ప్రభుత్వమే నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని ప్రకటించినప్పటికీ అట్టి ప్రకటన అమల్లోకి రాలేదని తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రతి నెల వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్రంలో మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే కనీస వేతనాలు అమలు చేస్తామని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వం అనేక పోరాటాల నిర్వహిస్తున్న దాటవేత ధోరణి అవలంబిస్తుందని రాష్ట్రంలోని అన్ని వర్గాలలో మార్పులు తీసుకొస్తానన్న ప్రభుత్వం గత ప్రభుత్వం కట్టు బానిసల్లా ఉండే జీవో నెంబర్ 51 మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని తీసుకు వచ్చి ఆదివారం సెలవులు పండుగ సెలవులు సమయపాలన ఇటువంటి అమలు కాకుండా దుర్భరమైన జీవితాలు గడుపుతున్న ఏ శాఖలో లేని విధానాలను ఈ శాఖలో తీసుకొని వచ్చి పంచాయతీ సిబ్బంది ని చాలా ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఈ పంచాయతీ ఉద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని రాబోయే బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఎస్సీ వర్గీకరణ ఏవిధంగానైతే అమలుకు తీర్మానం చేశారో రాష్ట్రంలో 90 శాతం దళితులు ఉన్న గ్రామపంచాయతీ ఉద్యోగుల పట్ల ఇబ్బందికరంగా ఉన్నటువంటి 51 జీవోను సవరించాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని స్వయంగా ముఖ్యమంత్రి చొరవ చూపి చర్యలు చేపట్టాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దుకై అసెంబ్లీలో ప్రకటన చేయాలని పంచాయతీ సిబ్బందికి న్యాయం చేయాలని కనీస వేతనాలు 26,000 అమలు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రతి కార్మికుడి కుటుంబం వీధిన పడకుండా 15 లక్షలు అమలు చేయాలని కోరుతూ బకాయి పడిన వేతనాలు వెంటనే చెల్లించాలని రాష్ట్రంలో ఎండల తీవ్రత బాగా పెరిగినందున ఒక్క పూట పనులకు సిబ్బందికి అవకాశాలు



కల్పించాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు జన్ను రమేష్, కంచె దూడయ్య తుమ్మల పెల్లి ఎల్లమ్మ, ఎస్కే అంకుష్, సురేష్, సాంబయ్య, రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


## నాంపల్లి మండలం లో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం: మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి



**నాంపల్లి,మార్చి 07(ప్రజాక్షేత్రం):** నాంపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 9 వ తేది ఆదివారం రోజున కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి మరియు ఫినిక్స్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరని నాంపల్లి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.మండలంలో వివిధ గ్రామాల నుండి వైద్య శిబిరానికి రావడానికి ఉచిత బస్సు సౌకర్యం కలదు కంటి పరీక్ష అనంతరం ఉచిత ఆపరేషన్ సౌకర్యం కూడా కలదు సమయం ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉంటుందని తెలిపారు.ఈ అవకాశం సద్వినియోగం చేసుకోగలరని పేర్కొన్నారు.

## బైక్ ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

### తీవ్ర గాయాల పాలైన గీత కార్మికుడు




**వలిగొండ,మార్చి 07(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కల్లుగీత కార్మికుడికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది.వలిగొండ మండలంలోని లింగరాజు పల్లి గ్రామానికి చెందిన గోపగాని సాయిలు,గోకారం గ్రామంలో తాటి చెట్టు ఎక్కి కల్లు గీసి తిరిగి ఇంటికి వస్తుండగా,ఈ క్రమంలోనే నాగారం సమీపంలో నల్గొండ నుండి భువనగిరి వైపు వస్తున్న యాదగిరిగుట్ట డిపో కు చెందిన ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది.దీంతో గీత కార్మికుడు సాయిలు,బైకు బస్సు ముందు చక్రాలతో చిక్కుకోగా, సాయిలు ఎగిరి రోడ్డు ప్రక్కన పడడంతో తీవ్ర గాయాలయ్యాయి.

## వెస్ట్ ఏసీపీ పృధ్వీ తేజ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన విశాఖ క్రైమ్ జర్నలిస్టు ఫోరం ప్రతినిధులు

**విశాఖపట్నం,మార్చి 07(ప్రజాక్షేత్రం):** విశాఖ క్రైమ్ జర్నలిస్ట్స్ ఫోరం అధ్యక్షుడు నంద కుమార్ నేతృత్వంలో వెస్ట్ జోన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) ఎ.బి.పృధ్వీ తేజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి జోన్ పరిధిలోని పలు అంశాలపై చర్చించారు.ఏసీపీ పృధ్వీ తేజ్ మాట్లాడుతూ తన జోన్ పరిధిలోని ఫ్రెండ్లీ పోలీసింగ్ కి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు, కేసుల దర్యాప్తులో కూడా వివక్షతకు తావులేని విధానాల్ని అమలు చేస్తున్నామని తెలిపారు. సాంకేతికంగా కూడా ముందుకు వెళ్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలోవిశాఖ క్రైమ్ జర్నలిస్ట్స్ ఫోరం సభ్యులు సురేష్, రవి,నరసింహం, సూర్య ప్రకాష్,ప్రభాకర్, గురవా రెడ్డి,హరి తదితరలు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

### సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ



**చండూరు,మార్చి 07(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా బ్యాంక్ అకౌంట్ లోనే కార్మిక ఖాతాలో వేస్తా అన్న వేతనాలు రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చండూరు ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి,అనంతరం సూపరిటెండెంట్ కు నరసింహకు మెమోరండంఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందర మేం అధికారంలోకి వస్తే కనీస వేతనాలు అమలు చేస్తాం అర్హత కలిగిన వాళ్ళను పర్మినెంట్ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అవి అమలు చేయకపోగా నెలలు తరబడి వేతనాలు పెండింగ్ లో ఉంటున్నాయని విమర్శించారు.పెరిగిన ధరలతో చాలీచాలని వేతనాలతో అవి సకాలంలో రాక గ్రామపంచాయతీ కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా ఇస్తామన్న వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రజాపాలనలో పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించాలని అర్హత కలిగిన వాళ్లను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి,పిఎఫ్,ఈఎస్ఐ, ప్రమాద బీమా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నాంపల్లి శంకర్, ఉపాధ్యక్షులువెంకటాచారి, బిక్షమయ్య,దాసరి కృష్ణయ్య,నాగిళ్ళ లక్ష్మయ్య, నాగేష్,రాములు ,నారపాక యాదయ్య,రాజు,సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గుజ్జ గ్రామానికి ఆర్టీసీ బస్సులు పునరుద్ధరించాలని రీజనల్ మేనేజర్ కు వినతిపత్రం అందజేసిన సీపీఐ(ఎం)నాయకులు



**నారాయణపురం,మార్చి 07(ప్రజాక్షేత్రం):** గుజ్జ గ్రామానికి నార్కట్ పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ను పునరుద్ధరించడం తోపాటు ప్రస్తుతం నడుస్తున్న నల్లగొండ డిపోకు చెందిన బస్సును గ్రామం లోపలికి వెళ్లి తిరిగి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం సీపీఐ(ఎం)నాయకులు నల్లగొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు నారి ఐలయ్య,బండ శ్రీశైలం మాట్లాడుతూ కరోనాకు ముందు నార్కట్పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఉదయం 6.30 గంటలకు నార్కట్పల్లి నుంచి బయలుదేరి బ్రాహ్మణ వెల్లేముల,పలివెల,గుజ్జ, సర్వేల్ గ్రామాల మీదగా చౌటుప్పల్ కు వెళ్లి తిరిగి అదే గ్రామాల మీదగా నార్కట్పల్లికి చేరుకునేది అన్నారు.ఉదయం సాయంత్రం ఇలా రోజుకు రెండు పర్యాయాలు తిరిగేదన్నారు.ప్రస్తుతం నడుస్తున్న నల్లగొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు గ్రామం లోపలికి వెళ్లి హైదరాబాదులోని దిల్సు ఖునగర్ వరకు పెల్లి తిరిగి వచ్చేదన్నారు.కరోనా సమయంలో బంధయిన ఈ బస్సులు తిరిగి నల్లగొండ డిపోకు చెందిన బస్సు ప్రారంభమైనప్పటికీ నార్కట్పల్లి డిపోకు చెందిన బస్సు ప్రారంభం కాలేదన్నారు.వాణిజ్య పంటలకు కేంద్రమైన గుజ్జ గ్రామానికి బస్సు సౌకర్యాలు లేకపోవడం వల్ల పండించిన పంటలను అమ్ముకునేందుకు రైతులు,విద్యాబుద్ధులు నేర్చుకునేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు,వివిధ అవసరాల కోసం వెళ్లే ప్రజలకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. నార్కట్ పల్లి ఆర్టీసీ బస్సులు తిరిగి పునరుద్ధరించాలని, నల్లగొండ నుంచి వస్తున్న బస్సులు గ్రామంలో పలికి రప్పించాలని కోరుతూ శుక్రవారం ఆరంభకు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య,గుజ్జ గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, నారాయణపురం మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, గుజ్జ మాజీ సర్పంచ్ చాడ నరసింహ,ఉప సర్పంచ్ వెలిజాల గోపిక,రైతు సంఘం నాయకులు బొమ్మగాని శంకరయ్య,మహిళా సంఘం నాయకురాలు కుకుడాల మంగమ్మ తదితరులు ఉన్నారు.

## ఈ నెల 10 వ తేదీన న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరిన సంగిశెట్టి క్రిస్టఫర్

**వలిగొండ,మార్చి 07(ప్రజాక్షేత్రం):** ఈ నెల 10 వ తేది న తెలంగాణ మిలియన్ మార్చ్ డే ను గుర్తుచేస్తూ టి యు జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ట్యాంక్ బండ్ నుండి అమరవీరుల స్థూపం వరకు,ర్యాలీని జయప్రదం చేయాలని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఆయన శుక్రవారం రోజున టియుజెఏసి సమావేశంలో మాట్లాడుతూ బలిదానాలతో, త్యాగాలతో రాష్ట్రాన్ని సాధిస్తే,నేటి వరకు ఉద్యమకారులను గుర్తించలేదని అన్నారు. ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన అన్నారు.ఈ సమావేశంలో మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి పిట్టల విజయలక్ష్మి,రమేష్,కొత్త రామచందర్,గట్టు సుధాకర్,పుష్పలత,మంటి లింగయ్య,మొగిలి పాక నరసింహ,బట్టు యాదయ్య, జోగు యాదయ్య పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి

# ఉద్యమాలే శరణ్యం

### అర్హులైన పోడు రైతులకు హక్కుపత్రాలు ఇవ్వాలి


### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.ః




**నర్సంపేట మార్చి 07(ప్రజాక్షేత్రం):** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, పాలకుల ఎన్నికల హామీల అమలుకై, పోడు రైతులకు అటవీ హక్కుపత్రాలకై ప్రజా ఉద్యమాలే ఏకైక శరణ్యమని ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. శుక్రవారం రోజు ఎంసీపీ ఐ యు ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి కలకోట్ల యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న పేద మధ్యతరగతి ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు రాకపోగా పెట్టుబడిదారుల కార్పొరేట్ శక్తుల ఆస్తులు వందల రెట్లు అధికంగా పెరిగాయని దేశ సంపద వనరులు దోచుకునే విధంగా పాలకులంతా అదే పనిలో ఉన్నారని ఆకలి దారిద్రం నిరుద్యోగం ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని దీనికి తోడు ప్రజల మత బలహీనతలను ఆసరా చేసుకొని విభజించు పాలించు అనే విధంగా దేశ సమైక్యత సమగ్రతను విచ్ఛిన్నం చేసే విధంగా మోడీ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదం అన్నారు. ఎన్నికల్లో గెలవడానికి ప్రజలను భ్రమలకు ఆశలకు గురిచేసి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా పాలన సాగిస్తున్నారని పోరాడే వ్యక్తులు శక్తులను అప్రజస్వామికంగా అణిచివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్లో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి హింసను ప్రేరేపించుటకు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితం పోడు వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న రైతులకు అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయాలకతీతంగా ప్రజలను చైతన్యపరిచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్నికల హామీల అమలు కోసం ఉద్యమించాల్సిన కర్తవ్యం ఎర్రజెండాపై ఉందని అందుకోసం కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలు గనపాక నర్సయ్య రాఘవరావు గోపాల్ లక్ష్మి యాకయ్య గంగాధర నర్సయ్య జి ఎల్లమ్మ రాజేందర్ రామా తదితరులు పాల్గొన్నారు.

## టి యు జె ఎ సి జిల్లా కార్యదర్శిగా గట్టు సుధాకర్

**వలిగొండ,మార్చి 07(ప్రజాక్షేత్రం):** చౌటుప్పల్ మండల కేంద్రానికి చెందిన గట్టు సుధాకర్ ను టి యు జేఏసీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ శుక్రవారం రోజున జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ నియామక పత్రం వలిగొండ మండల కేంద్రంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో టి యు జేఏసీ నాయకులు పిట్టల విజయలక్ష్మి,కొత్త రామచందర్,రమేష్, లింగయ్య,కానుకుంట్ల పుష్ప,యాదయ్య,నరసింహ, బాబు పాల్గొన్నారు.



## నాగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**వలిగొండ,మార్చి 07(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం 2లో శుక్రవారం రోజున స్వపారి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.అంగన్వాడీ కార్యకర్త ఆధ్వర్యంలో నిర్వహించిన సుమారు 25 మంది,విద్యార్థులతో కలెక్టర్ విద్యాశాఖ అధికారిగా, మండల విద్యాశాఖ అధికారిగా, ప్రధానోపాధ్యాయులు వివిధ హోదాల్లో విద్యార్థులచే నిర్వహించారు.చాలా చక్కగా వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,ఉమేశ్వరి, ఐశ్వర్య,స్వాతి,మౌనిక, మహేశ్వరి,రాజేశ్వరి పాల్గొన్నారు.

## సామినేని కుటుంబాన్ని పరామర్శించిన కందాల

**ఖమ్మం మార్చి 07(ప్రజాక్షేత్రం):** పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి మరియు నాలుగు మండలాల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శనివారం ఉదయం మేడేపల్లి లోని మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించారు ఈ సందర్భంగా నాగమణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కందాల వెంట ఖమ్మం రూరల్ నేలకొండపల్లి కూసుమంచి పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు ఉన్నం బ్రహ్మయ్య కూసుమంచి పార్టీ మండల అధ్యక్షులు వేముల వీరయ్య మరియు రూరల్ మాజీ జెడ్పిటిసి వరప్రసాద్ నాయకులు ఇంటూరి శేఖర్ తదితరులు ఆయన వెంట ఉన్నారు సాయి మెరిట్ విద్యాసంస్థల అధినేత కందుల శంకరయ్య సామినేని కుటుంబాన్ని పరామర్శించి న వారిలో ఉన్నారు.



# బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ బీరం సుబ్బారెడ్డిని సస్పెండ్ చేయడం హర్షణీయం

మా ఫిర్యాదుపై విచారణ జరిపి సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు.

బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్.



**వనపర్తి మార్చి 07(ప్రజాక్షేత్రం):** వనపర్తి జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ బీరం సుబ్బారెడ్డిని సస్పెండ్ చేయడంపై బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వనపర్తి జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీసీ కార్పోరేషన్ కమిషనర్ అప్రూవల్ లేకుండా దాదాపు 16 లక్షల రూపాయలు తన డ్రైవర్, అటెండర్ల పేరు మీద చెక్కు రాసి డ్రా చేశారని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20 వ తేదీన జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా విచారణ జరిపిన కలెక్టర్ అతడిని శుక్రవారం సస్పెండ్ చేశారన్నారు. వనపర్తి జిల్లాలో బీసీ పొలిటికల్ జెఎసి ఫిర్యాదుతో ఇప్పటికే ముగ్గురు జిల్లా అధికారులు (ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి ప్రభు వినయ్ కుమార్, సివిల్ సప్లయ్ కార్పోరేషన్ జిల్లా మేనేజర్ ఇర్ఫాన్, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి బీరం సుబ్బారెడ్డి) సస్పెండ్ అయ్యారని, బీసీ పొలిటికల్ జెఎసి ఎల్లపుడూ ప్రజల కోసమే పనిచేస్తుందని, అవినీతి అధికారులు ఎంతటివారైనా వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. జిల్లాలో ఇంకా నలుగురు అవినీతి అధికారులు రాజ్యమేలుతున్నారని, వారు మేల్కొని తీరు మార్చుకోకపోతే వారి అవినీతిపై కూడా బీసీ పొలిటికల్ జెఎసి పోరాటం చేయాల్సి వస్తోందని హెచ్చరించారు. బీసీ పొలిటికల్ జెఎసి ఫిర్యాదుకు స్పందించి వెంటనే విచారణ జరిపి అవినీతి అధికారి బీరం సుబ్బారెడ్డిని సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లుకు వనపర్తి జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు గుర్రం రాఘవేందర్ గౌడ్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సిల్వర్ జూబ్లీ క్లబ్ లో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం



**వనపర్తి మార్చి 07(ప్రజాక్షేత్రం):** వనపర్తి జిల్లా కేంద్రంలోని సిల్వర్ జూబ్లీ క్లబ్ లో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభమయ్యాయి. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సత్యశీలారెడ్డి, కృష్ణారెడ్డిల ఆహ్వానం మేరకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ప్రతి ఏటా క్లబ్ కార్యదర్శి కృష్ణారెడ్డి, కాంతారెడ్డిల తల్లిదండ్రులైన నారమ్మ గారి నర్సిరెడ్డి, శంకరమ్మల పేరిట షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించే ఆనవాయితీ కొనసాగుతూ వస్తోంది. గత ఏడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన క్లబ్ సభ్యులు బాదం పాండు ను స్మరించుకుంటూ ఉమ్మడి జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు పోటీలలో పాల్గొనేందుకు తరలివచ్చారు. క్రీడాకారులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో తమ పనులు చేసుకుంటూనే ఉదయం లేక సాయంత్రం తప్పకుండా కొంత సమయాన్ని కేటాయించి ఏదో ఒక క్రీడా ఆడాలని సూచించారు. పిల్లలు మాదకద్రవ్యాలు, డ్రగ్స్ బారిన పడకుండా తల్లిదండ్రులు క్రమశిక్షణలో పెట్టాలని కోరారు. జిల్లా ఎస్పీకి క్లబ్ సభ్యులు సాదర స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సిఐ కృష్ణ, ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి జాయింట్ సెక్రటరీ రమేష్ గేమ్స్ సెక్రటరీ మోహన్ రెడ్డి కోశాధికారి నరసింహ ఎంసీ మెంబర్స్ తిమ్మారెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి శ్రీనివాసులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాత బస్టాండ్ పునః ప్రారంభానికి అడుగులు

పనులు ప్రారంభించిన మున్సిపల్ అధికారులు

పనులను పర్యవేక్షించిన అఖిలపక్ష ఐక్యవేదిక



**వనపర్తి మార్చి 07(ప్రజాక్షేత్రం):** వనపర్తి పాత బస్టాండ్ పునః ప్రారంభానికి అడుగులు పడ్డాయని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ అన్నారు. గత మూడేళ్లుగా అఖిలపక్ష ఐక్యవేదిక తరపున ఎన్నో పోరాటాలు చేస్తే వెళ్లే తమ పోరాటాన్ని మన్నించి పాత బస్టాండ్ పునః ప్రారంభానికి నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అన్నారు. ఈ మేరకు మున్సిపల్ అధికారులు శుక్రవారం జెసిబి సాయంతో పనులు ప్రారంభించడంతో అఖిలపక్ష ఐక్యవేదిక తరపున సందర్శించి అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సతీష్ యాదవ్ చెప్పారు. అలాగే 40 ఏళ్లుగా చిరు వ్యాపారాలు చేస్తున్న వారికి మరోచోట స్థలం కేటాయించి ఉపాధి కల్పించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శంకర్ వెంకటేశ్వర్లు యాదయ్య సతీష్ శివకుమార్ బాలు రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రేవల్లి తహసిల్దార్ కార్యాలయ నిర్మాణానికి 32 లక్షలు మంజూరు

## ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి (ప్రజాక్షేత్రం):** రేవల్లి నూతన తహసిల్దార్ కార్యాలయ నిర్మాణానికి 32 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని జారీ చేశారని తెలిపారు. తాను నూతన భవన నిర్మాణానికి గతంలో రెవెన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా ఆయన స్పందిస్తూ నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు.

# వచ్చేవారం నుంచి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం ప్రతినిధి మార్చి 07(ప్రజాక్షేత్రం)**

వచ్చేవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. శుక్రవారం నాడు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రిగారు మాట్లాడుతూ పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని ఈ రోజుతో 15 నెలలు అయ్యిందని గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థంగా తయారైందని అయినా కూడా తెలంగాణ ప్రజానీకానికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు. అర్హులైన వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తాం, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం లేటవుతుంది. ఆనాటి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించింది. వాటన్నింటినీ గాడిన పెడుతూ అభివృద్ధి, సంక్షేమం చేపడుతున్నాం. ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. పేదవారి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తోంది. ఇచ్చిన ప్రతి మాటను..హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు.

# సమిధ సంస్థ ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థులకు నోట్ బుక్స్, పౌష్టికాహారం పంపిణీ



**యలమంచిలి, మార్చి 07 (ప్రజాక్షేత్రం):** సమిధ స్వచ్ఛంద సంస్థ చీమలపాడు గ్రామ పంచాయతీ పరిధిలో గల చీమలపాడు, ములకలపల్లి, కళ్యాణపులోవ, జెడ్. జోగంపేట, తాటిపర్తి, కుంజుర్తి, డోకులంపాడు, ధర్మవరం గ్రామాలలో గల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, టేబుల్ బుక్స్, పెన్నులు, వేరుశెనక చక్కిలు, గుడ్ డే బిస్కెట్స్, సంతూర్ సబ్బులు సుమారు 460 మంది పిల్లలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా సమిధ సంస్థ కార్యదర్శి డి. వీరభద్ర రావు మాట్లాడుతూ కొంతమంది దాతల సహకారంతో గిరిజన విద్యార్థులకు ఈ వస్తువులు పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా కార్యక్రమంలో విద్యార్థులకు పౌష్టికాహారం ప్రాముఖ్యత ప్రభుత్వ పాఠశాలలో లభించు పౌష్టికాహారం, అదేవిధంగా ఇంటివద్ద లభించే పదార్థలతో ఏవిధంగా పౌష్టికాహారం తయారుచేసుకొని తీసుకోవాలని వేసవిలో వచ్చే అనారోగ్య సమస్యల నుండి తీసుకోవలసిన జాగ్రత్తలు వ్యక్తిగత పరిశుభ్రత, హాండ్ వాష్, పరిసరాల పరిశుభ్రత గురించి సంస్థ సిబ్బంది పిల్లలకు అవగాహన కల్పించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజన సంఘ కార్యకర్త నల్లి కళ్యాణ్, సమిధ సిబ్బంది కర్రి నాగేశ్వరరావు, అశ్వని, కిడారి లక్ష్మి, సిద్దాబత్తుల లక్ష్మి పాల్గొన్నారు.

# అఖిలపక్ష ఐక్యవేదిక కృషి చిరస్మరణీయం

మాజీ ఎమ్మెల్యే జయరాములు కూతురు భరణి

సతీష్ యాదవ్ కు ఘన సత్కారం చేసిన జయరాములు కుటుంబీకులు

**వనపర్తి (ప్రజాక్షేత్రం):**

వనపర్తి లో వివిధ సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్న అఖిలపక్ష ఐక్యవేదిక కృషి చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే జయరాములు కూతురు భరణి అన్నారు. శుక్రవారం అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ నివాసంలో జయరాములు కుటుంబ సభ్యులు ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జయరాములు కూతురు భరణి మాట్లాడుతూ స్వర్గీయ తమ తండ్రి మాజీ ఎమ్మెల్యే జయరాములు యాదవ్ పేరును యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఆ మహనీయుడి పేరు వాడుకొని గెలిచిన ఏ నాయకుడు కూడా ఇలా ఆలోచించలేదని బీసీల మనోభావాలు గౌరవించి ఎప్పటికీ స్మరించుకునేటట్లు చేసిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డికి బీసీల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. తమ తండ్రి సేవలను మరిచిపోయే క్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అనేది ముందుకు వచ్చి జయరాములు సేవలను ప్రజలకు వివరించి పాఠశాలకు పేరు పెట్టించే స్థాయికి తీసుకువెళ్లడం సతీష్ యాదవ్ బృందానిదేనని వారు గర్వంగా చెప్పారు. అలాగే జయ రాములు విగ్రహాన్ని కూడా ఏదో ఒక చోట ఆవిష్కరించాలని ఆమె ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జయ రాములు కూతుళ్లు అరుణ రోహిణి భరణి కుమారుడు వశిష్ట అల్లుళ్ళు రంగస్వామి నాయకులు బాబు గౌడ్ వెంకటేశ్వర్లు శంకర్ యాదయ్య రాములు నరసింహ సతీష్ తేజ తిమ్మన్న శివకుమార్ బాలు రాజేష్ యాదవ్ రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల తీర్పు శిరోధార్యం

నా గెలుపు కోసం సహకరించిన మేధావులకు, విద్యావంతులకు కృతజ్ఞతలు

గెలిచిన అంజిరెడ్డికీ అభినందనలు

స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు



**కరీంనగర్ మార్చి 07(ప్రజాక్షేత్రం):** మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎన్నికల్లో తనపై నమ్మకంతో విశ్వాసంతో ఓటు వేసిన పట్టభద్రులకు, అలాగే తన గెలుపు కోసం కష్టపడి పనిచేసిన నా అభిమానులకు నా సహచరులకు ఎల్లప్పుడూ ఋణపడి ఉంటానని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పిడిశెట్టి రాజు అన్నారు. ఎన్నికల లెక్కింపు ముగిసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మేధావుల తీర్పును గౌరవిస్తున్నామని తెలిపారు. గడిచిన అరేళ్లలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఉద్యమకారుడిగా తనను విద్యావంతులు, ఉద్యోగులు ఏంతో ఆదరించారని గుర్తుచేసుకున్నారు. జాతీయ బీసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో విద్యారంగా ఉద్యోగుల సమస్యలపై అనేక పోరాటాలు చేశామని తెలిపారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని నా అభిమానులు ఎవరు నిరాశ చెందవద్దని, అధైర్యపడవద్దని కోరారు. ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. పట్టభద్రులకు, విద్యావంతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని రాజు స్పష్టం చేశారు. తనకు సహకరించిన మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాల అధికారులకు, ప్రభుత్వ సిబ్బందికి రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో తన ఓటమికి కారణాలను కూడా నా అభిమానులతో త్వరలో సమీక్షిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన భారతీయ జనత పార్టీ అభ్యర్థి చెన్నమైల్ అంజిరెడ్డికీ స్వతంత్ర అభ్యర్థి పిడిశెట్టి రాజు అభినందనలు తెలిపారు. బీజేపీ పార్టీ ఎన్నికల హామీలను నెరవేర్చందుకు, స్థానికంగా గ్రాడ్యుయేట్ కీ, విద్యావంతులకు మేధావులకు ఉద్యోగులకు ఇచ్చిన వాగ్దానాలను రాబోయే ఇదేళ్లలో నిలబెట్టుకోవాలని ఆకాంక్షంచారు.

# తహశీల్దార్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**ఖమ్మం మార్చి 07(ప్రజాక్షేత్రం):** ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రెవిన్యూ మహిళా సిబ్బందిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ మాట్లాడుతూ సమాజంలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు మహిళ లేనిదే యావత్ సమాజం లేదన్నారు మహిళలను గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ లక్ష్మీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా, ప్రసన్న కుమార్ రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**విశాఖపట్నం, మార్చి 7(ప్రజాక్షేత్రం):** ఏపీఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఢిల్లీ బాబు రెడ్డి ఆదేశాల మేరకు, ఏపీఎంఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి నాగరాజు, ఉపాధ్యక్షురాలు శ్రీమతి లత సూచన మేరకు విశాఖజిల్లా ఏపీఎంఎఫ్ కార్యవర్గ బృందం, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవనీయులైన కమిషనర్ పోలీస్ మిస్సెస్ సువప్రీ బాగ్చి ని, కిరణ్ కుమార్ సురేష్ అధ్యక్ష కార్యదర్శులు ఏపీఎంఎఫ్ విశాఖపట్నం వారు ఆహ్వానించారు.

# బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి బీరం సుబ్బారెడ్డి సస్పెన్షన్

పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్




**వనపర్తి మార్చి 07(ప్రజాక్షేత్రం):** వనపర్తి జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి బీరం సుబ్బారెడ్డి సస్పెన్షన్ కు గురైనట్లు పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వనపర్తి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న భీరం సుబ్బారెడ్డి బీసీ వెల్ఫేర్ శాఖలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడినట్లు రాష్ట్ర స్థాయి అధికారులకు పిడిఎస్ యు తరపున గతంలో ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి అవినీతి తేట తెల్లం కావడంతో శుక్రవారం విధుల నుంచి తప్పించినట్లు సమాచారం అందిందని వారు తెలిపారు. ఇకనుంచి ఎవరైనా పేద విద్యార్థులకు చెందిన నిధులను దుర్వినియోగం చేస్తే వారిపై గట్టి పోరాటం చేసి విజయం సాధిస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాయికిరణ్ గణేష్ రాము రాఘవేంద్ర కృష్ణారెడ్డి బీచుపల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల అందజేత

**ధర్మపురి టౌన్, మార్చి 07(ప్రజాక్షేత్రం):** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దోనూర్ గ్రామంలో ఎండ తీవ్రత పెరుగుతున్న తరుణంలో ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎండ తీవ్రతపై అవగాహన చేసిన ఎంఎల్ హెచ్ పి శృతి, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశం ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి చేరాలి

భూపాలపల్లి పౌర సంబంధాల శాఖ అధికారి శీలం శ్రీనివాసరావు

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, పెన్నుల పంపిణీ చేసిన డిపిఆర్ఓ శ్రీనివాసరావు



**ఖమ్మం, మార్చి 07(ప్రజాక్షేత్రం):** చదువు ద్వారానే సమాజంలో గౌరవం పెరుగుతుందని, విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి చేరాలని భూపాలపల్లి జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి శీలం శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం జిల్లా, కల్లూరు స్థానికుడైన శీలం శ్రీనివాసరావు ప్రస్తుతం భూపాలపల్లి జిల్లా పౌర సంబంధాల అధికారిగా పనిచేస్తున్నారు. శుక్రవారం తన తల్లి శీలం సరస్వతి జ్ఞాపకార్థంతో పాటు తాను చదువుకున్న బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పేరువంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాలనందు 10వ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులందరికీ పరీక్షా ప్యాడ్స్, పెన్నులు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా శీలం శ్రీనివాసరావు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థికి గోల్ ఉండాలని, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పినట్లు కలలు కనండి వాటిని సాకారం చేసుకోవడంకోసం కృషి చేయాలని సూచించిన ప్రకారం ప్రతి విద్యార్థి తన లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. సమాజంలో చదువే మనిషికి గౌరవాన్ని తెచ్చిపెడుతోందన్నారు. తన తల్లిదండ్రులు కూలిపనులు చేసి తనను ఎంతో గొప్పగా చదివించారని, అలా చదువుకోవడం వల్లనే నేడు జిల్లా అధికారిని అయ్యానని అన్నారు. ప్రతిఒక్కరు తల్లితండ్రులును, గురువులను, సమాజాన్ని గౌరవించి మంచి విద్యార్థులుగా ఎదగాలని, తద్వారా మన సమాజానికి సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పేరువంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్కే మౌలాలి మాట్లాడుతూ... విద్యార్థి ప్రగతికి 10వ తరగతి తొలి పట్టా అని, విద్య మాత్రమే మనిషిని ఉన్నత స్థాయికి చేర్చగలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు యాలాద్రి, రాము, వరక రామారావు, ఉబ్బన బాబురావు, జల్దీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే స్వగ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం



### ఇంటి నిర్మాణానికి ముగ్గుపోసిన ఎంపీడీవో సద్గుణ

**వనపర్తి మార్చి 07(ప్రజాక్షేత్రం):** వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్వగ్రామం మంగంపల్లిలో శుక్రవారం ఎంపీడీవో సద్గుణ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. గ్రామానికి మంజూరైన 12 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి భూమి పూజ చేసి ముగ్గు పోశారు. ప్రభుత్వం నిర్దేశించిన విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేసి ఆదర్శంగా నిలవాలని లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు వెంకటరామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేల్లారా ఖబర్దార్

నవాబుపేట కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్



**నవాబుపేట్ మార్చి 07(ప్రజాక్షేత్రం):** నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ మాట్లాడుతూ ఖబర్దార్ పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ లో ఎమ్మెల్యేగా గెలిచి బతకడానికి కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ నీ దుర్భాషలాడి, అవమాన పరిచి, అప్రతిష్టపాలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఇందిరమ్మ కమిటీల్లో, ప్రభుత్వం నుండి వస్తున్న పనులలో మొత్తం టిఆర్ఎస్ పార్టీ వారికి ఇస్తున్న ఓపిక పట్టినం, చేవెళ్ల నియోజకవర్గం లో ఎమ్మెల్యే యాదయ్య టిఆర్ఎస్ వారికి నామినేటెడ్ పదవులు ఇస్తున్న సహనంతో ఉన్నాం, కాంగ్రెస్ పార్టీ నీ ఒక్క మాట అన్న ఊరుకునేది లేదన్నారు. దుర్భాషలాడిన గూడెం మహిపాల్ రెడ్డి నీ వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నీ కోరతామని అన్నారు. త్వరలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నీ కలిసి డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవాలని కోరతామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి.

## అనుమతులు లేని ప్రైవేటు ఆసుపత్రులు నడిపితే కఠిన చర్యలు తప్పవు

డిప్యూటీ డిఎంహెచ్ఓ నాగేంద్రబాబు

**శంకర్ పల్లి మార్చి 07(ప్రజాక్షేత్రం):** అనుమతులు లేని ప్రైవేటు ఆసుపత్రులు నడిపితే కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ డిఎంహెచ్ఓ నాగేంద్రబాబు అన్నారు. శుక్రవారం శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో గల ప్రైవేటు ఆసుపత్రులను జిల్లా వైద్యాధికారి సూచనల మేరకు చేవెళ్ల డివిజన్ లోని శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో గల ప్రైవేటు ఆసుపత్రులను డిప్యూటీ డిఎంహెచ్వో తనిఖీ చేశారు. ఆసుపత్రులలోని పలు రికార్డులను, బోర్డులను పరిశీలించారు. ప్రైవేటు ఆసుపత్రుల రిజిస్ట్రేషన్లు, అనుమతి లేని స్కానింగ్ లు చేయకూడదని హెచ్చరించారు. ఆర్ఎంపిలు ప్రథమ చికిత్స తప్ప ఇంజక్షన్లు కూడా ఇవ్వకూడదని సూచించారు. పిసిపిఎన్ డిటి యాక్ట్ కింద అన్ని ఆసుపత్రుల వారు స్కానింగ్ సెంటర్లు రూల్స్ పాటించాలని అన్నిచోట్ల పిసిపి ఎన్ డిటి బోర్డు తప్పనిసరిగా ఉంచాలని తెలియజేశారు. ఆసుపత్రుల యొక్క నివేదికను తయారుచేసి జిల్లా కార్యాలయానికి పంపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది డా. అనూష, డా. శోభారాణి, డా. శ్రీనివాస్, మన్సూర్, సుదర్శన్ రెడ్డి, అనూష పాల్గొన్నారు.



## మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు వినియోగించుకోవాలి

గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మంబాపూర్ విజయ్

నిరుద్యోగ యువతీ యువకులకు మంచి అవకాశం



**తాండూర్ మార్చ్ 7(ప్రజాక్షేత్రం):** గ్లోబల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు అందరూ వినియోగించుకోవాలని గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మంబాపూర్ విజయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ ఫౌండేషన్ కార్యదర్శి అరుణ్ రాజ్ మాట్లాడుతూ.. పీపుల్స్ డిగ్రీ కళాశాల వారితో కలిసి నిర్వహిస్తున్న జాబ్ మేళా ఈ నెల 12వ తేదిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగ చేసుకోగలరని సూచించారు. నిరుద్యోగులు మరియు డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నా యువతీ యువకులు కూడా అర్హులు అని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోగలరని విజ్ఞప్తి చేశారు. జాబ్ మేళా కోసం విద్య అర్హతలు: 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్నవారు, డిగ్రీ, ఎంఎల్టీ, డిఎంఎల్టీ, ఎంపీఎచ్డబ్లుఎఫ్, డిప్లమా, పాలిటెక్నిక్, పీజీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ పూర్తి చేసిన నిరుద్యోగులు వయసు 1835 సంవత్సరాల మధ్య ఉన్న వారు వివిధ కంపెనీల నుంచి హాజరై నిర్వహించే మెగా జాబ్ మేళాను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం క్రింది నంబర్లకు కాల్ చేయవచ్చు. 9652100231,8465970580.

## పండితాపురంలో నేటి నుండి జాతరకు
# ముస్తాబైన శివాలయం

మేకల మల్లిబాబు యాదవ్, ధనియాకులహను మంతరావు

**ఖమ్మం మార్చి 07(ప్రజాక్షేత్రం):** శుక్రవారం నుండి 11 వ తారీకు వరకు కామేపల్లి మండలం, పండితాపురం గ్రామంలో జరిగే శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా జాతర కార్యక్రమం నాలుగు రోజులపాటు ఘనంగా జరుగుతుందని గ్రామ పెద్దలు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ధనియాకుల హనుమంతరావు తెలిపారు. శివాలయం ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో రాజకీయాలు వర్గాలకు అతీతంగా పెద్దలంతా కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయంగా అభివర్ణించారు. ప్రతి ఏటా మహాశివరాత్రి తర్వాత తొమ్మిది రోజులకు పండితాపురం గ్రామంలో అనాది నుండి శివాలయంలో శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించబడుతుందని, ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూడలి తీర్థాల జాతర తర్వాత అతిపెద్ద జాతర గ్రామంలో జరుగుతుందని, ఈ జాతరలో దాదాపు నాలుగైదు జిల్లాల నుండి దాదాపు 50 వేల మంది భక్తులు పాల్గొంటారని, సాంస్కృతిక కార్యక్రమాలతో , ఊరేగింపు కార్యక్రమాలతో జాతర ఘనంగా. నిర్వహించబడుతుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఆలయ పూజారి సుగంధం రామలింగేశ్వరశర్మ,, బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ అంబటిపూడి వెంకటయ్య, మేకల మల్లికార్జునరావు, కొమ్మిని శ్రీనివాసరావు భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు, దొడ్డ వేణు, జన్నారపు లింగయ్య, పసుమర్తి సత్యం, అంబడిపూడి శ్రీనివాసరావు, బత్తుల ఉపేందర్ శీలం పుల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, గాడి పల్లి సైదులు దొడ్ల మల్లేష్ దండగల దేవేంద్ర అయితన బోయిన సత్యం భానోత్ భీముడు, బత్తుల వీరబాబు, బత్తుల నాగరాజు చల్ల మల్లయ్య మొగిలి శ్రీను, బోడ శ్రీను, శబరి నాథ్, దొడ్ల నాగేశ్వరరావు, జలగం శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు



## సీసీ రోడ్లు బీటీ రోడ్లు శంకుస్థాపన



**ఖమ్మం మార్చి 07(ప్రజాక్షేత్రం)** ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని బారుగూడెంలో జరిగిన సీసీ రోడ్లు , బీటీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గడిచిన పది సంవత్సరాల్లో సాధించుకున్న తెలంగాణాలో ఆనాటి ప్రభుత్వం మాటలు చెప్పింది తప్ప చేతల్లో లేదు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయిన తల తాకట్టు పెట్టైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాం.. మిగిలిన కార్యక్రమాలను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో పూర్తి చేస్తాం. అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ పేదవాళ్ళను ఆదుకోవాలని ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది. రైతులకు వడ్లకు బోనస్, ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సులో ఉచిత చార్జీలు, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్ లాంటివి అమలు చేశాం...ఇంకా కొన్ని కార్యక్రమాలు అమలు చేయలేదనే మాట నిజం..రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చక్కదిద్దబెట్టి ఒక రోజు లేటైన ఇచ్చిన హామీలను అన్నింటినీ నిజాయితీగా చేస్తాం గత ప్రభుత్వం లాగా ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజలకు కనపడి ఎన్నికలు లేనప్పుడు ఆనాటి ప్రభుత్వం కనిపించేది కాదు ఇందిరమ్మ ఇళ్ళు మోడల్ గా మండలంలో ఒక గ్రామానికి ఇచ్చాము..రాబోయే కొద్ది రోజుల్లో విడతల వారీగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం రాబోయే నాలుగు సంవత్సరాల లోపే ఆనాడు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ఎలా ఇళ్ళు కట్టిచ్చామో అర్హులైన ప్రతి పేదవారికి అందరికీ ఇళ్ళు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం..మార్చి లోపే రాష్ట్రంలో ని అన్ని నియోజకవర్గాలకు 3,500 ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం..గడిచిన పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు..ఇందిరమ్మ ప్రభుత్వం లో రేషన్ కార్డులు, పెన్షన్లు ఇస్తాం గత ప్రభుత్వం లో ఎవరైతే అర్హులు కానీ వారు పెన్షన్ తీసుకున్నారో వారి తోక కత్తిరిస్తాం..పేదవారి కన్నీరు తుడవడం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోంది.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్



**శంకర్ పల్లి మార్చి 07(ప్రజాక్షేత్రం):** మండల కేంద్రంలో శుక్రవారం రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీ జ్యోతి భీమ్ భరత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీజ్యోతి పట్టణానికి చెందిన వివిధ రంగాలకు చెందిన మహిళలను శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆమె కేక్ కట్ చేసి మహిళలందరికీ పంచి పెట్టారు. శ్రీజ్యోతి భీమ్ భరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సౌకర్యం, మహిళలకు అద్దె బస్సులు, అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు, 2500 స్కీం లాంటి పథకాలు ఇచ్చిన సందర్భంగా ప్రతి మహిళ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు చెప్పాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క మహిళ చాలా సంతోషంగా ఉన్నారు. మహిళలు ఎందులోనూ తక్కువ కాదని తెలిపారు. అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. వారిని ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎజాస్, చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షురాలు రమ్య రెడ్డి, శంకర్ పల్లి మండల వైస్ ప్రెసిడెంట్ సుశీల, మున్సిపల్ అధ్యక్షురాలు పుష్పమ్మ, మొయినాబాద్ పార్టీ అధ్యక్షురాలు కావ్య హరేందర్ గౌడ్, నాగమణి, నాయకులు శివ యాదవ్, నసీరుద్దీన్, ప్రశాంత్, శ్రీకాంత్, డాక్టర్లు చైతన్య రెడ్డి, హారిక, సౌజన్య, అనూష, సౌజన్య పాల్గొన్నారు.

## సి ఐ సన్యాసి నాయుడు సమక్షంలో మహిళా దినోత్సవం పురస్కరించి టూ కే రన్



**అల్లూరి జిల్లా,హుకుంపేట, మార్చి 07(ప్రజాక్షేత్రం):** అల్లూరి జిల్లా హుకుంపేట ప్రధాన కేంద్రంలో మహిళా దినోత్సవం పురస్కరించి నేటి అధికార ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 1వ తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు చేపట్టిన మహిళా వారోత్సవాల్లో భాగంగా నేడు స్థానిక సీఐ సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో పలు శాఖలకు చెందిన ఉద్యోగులు పాఠశాల విద్యార్థులతో మమేకమై స్థానిక కేజీబీవీ పాఠశాల నుండి ప్రధాన రహదారి మీదుగా హుకుంపేటలో టు కే రన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సి ఐ సన్యాసి నాయుడు మాట్లాడుతూ గతంలో మహిళలు కేవలం ఇంటికి మాత్రమే పరిమితం అనేలా ఉండేది కానీ నేడు అన్ని రంగాలలో మహిళలు ముందంజలో ఉండడం చాలా ఆనందకరంగా ఉందని రాబోయే రోజుల్లో కూడా ఇదే పట్టుదలతో ముందుకు సాగాలని కోరుకుంటున్నానని తెలుపుతూ నా పరిధిలో మహిళలకు ఎటువంటి సమస్యలు వాటిల్లిన ఎవరైనా మీకు ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించిన నాకు నేరుగా తెలియజేస్తే నా వరకు పరిష్కారమయ్యే అన్ని సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఏదిఏమైనాప్పటికీ నేడు ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందకరంగా ఉందని అన్నారు.ఈ 2కే రన్ కార్యక్రమంలో సీఐ సన్యాసినాయుడు తో పాటు పలు శాఖల అధికారులు యువతీ యువకులు ప్రజా ప్రతినిధులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలి.

మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలకు సూచనలు

నీటి సమస్యలు రాకుండా చూసుకోవాలి

జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 07(ప్రజాక్షేత్రం):** ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని అదేవిధంగా నీటి సమస్య రాకుండా చూసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా కార్యాలయం లో శుక్రవారం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయంలో సి.నారాయణ రెడ్డి సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలకు సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పూర్తి చేయుటపై, తాగునీటి ఎద్దడి రాకుండా చేపట్టవలసిన చర్యలపై ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల గ్రౌండింగ్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి గడువు లోపు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పూర్తి చేయుటపై మొదటి ప్రాధాన్యత ఇస్తూ వేగవంతం చేయాలని తెలిపారు. ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులేషన్ స్కీం)ను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించి ఎల్ఆర్ఎస్ సద్వినియోగం చేసుకునేలా చేయాలని అన్నారు. తాగునీటి పై సమీక్ష నిర్వహిస్తూ వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. అవసరమైన ప్రాంతాలలో చేపట్టవలసిన మరమ్మత్తులు చేపట్టాలని, తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రణాళికా ప్రకారం చర్యలు చేపట్టాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు ప్రత్యేక శ్రద్ధ వహించి నీటి ఎద్దడి రాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్ ఇంట్రా పనులను మార్చి 15వ తేదీ వరకు గ్రౌండింగ్ చేపట్టి 20వ తేదీ వరకు పనులు పెండింగులో లేకుండా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులపై మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకై చేసుకున్న దరఖాస్తులలో అర్హత ఉన్న దరఖాస్తుల గ్రౌండింగ్ చేయుటలో వేగం పెంచి పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలో అర్హులైన దరఖాస్తులకు మంజూరీ ఇచ్చే విధంగా పని చేయాలన్నారు. త్వరితగతిన గ్రౌండింగ్ పనులు పూర్తి చేసి జిల్లాలో పెండింగ్ లేకుండా మీరంత పని చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, మిషన్ భగీరథ ఈఈ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, మండలాల నుండి ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు, తెలుగు దేశం పార్టీ కోసం

# సైనికుడిలా పనిచేస్తా

**ఎమ్మెల్సీ లేదా ఏదైనా కార్పొరేషన్ లో పదవి కోసం ఆశిస్తున్నా**

**తనకు పదవి ఉన్నా లేకపోయినా తెలుగుదేశం పార్టీతోనే ప్రయాణం**

**మా కుటుంబంతో చంద్రబాబు నాయుడు కి మంచి అనుబంధం**

**తెలుగు దేశం పార్టీ సభ్యుడు మరియు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**




**శ్రీకాకుళం,మార్చి 07(ప్రజాక్షేత్రం):** తెలుగుదేశం పార్టీ అధినేత మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే నా ఊపిరి ఉన్నంతవరకు ప్రయాణం కొనసాగుతుందని.. అవసరమైతే తన ప్రాణాలను కూడా తృణ ప్రాయంగా అర్పిస్తానని తెలుగు దేశం పార్టీ సభ్యుడు మరియు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వ్యాఖ్యానించారు.శుక్రవారం ఉదయం అరసవిల్లిలో సూర్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు.ఆయనకు ఆలయ వర్గాలు సాదరంగా స్వాగతం పలికి... ప్రత్యేక పూజలు చేసి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.అనేక సంవత్సరాల నుంచి ప్రజల శ్రేయస్సు కోసం సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న తనకు తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని లేదా ఏదైనా కార్పొరేషన్ చైర్మన్ లో స్థానం కల్పించాలని ఆశిస్తున్నానన్నారు.ఒకవేళ ఏ పదవి కేటాయించకపోయినప్పటికీ .. చంద్రబాబు నాయుడు, తెలుగు దేశం పార్టీ కోసం ఎంతటి త్యాగానికైనా తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. గత వైసిపి అరాచక పాలనను ఎండగడుతూ చేసిన పోరాటాలే చంద్రబాబు నాయుడు పై తెలుగు దేశం పార్టీపై తనకున్న నిబద్ధతకు ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు.మరోవైపు ఎటువంటి కేసులు లేకుండా గత వైసిపి ప్రభుత్వాన్ని గడగడలాడించిన ఘనత తనకు మాత్రమే దక్కుతుందన్నారు.తెలుగు శక్తి అధ్యక్షుడి హోదాలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పర్యటించి ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేశానన్నారు.ఇదిలా ఉండగా తన కుటుంబంతోను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంచి అనుబంధ ఉందని ప్రస్తావించారు.తన కుమార్తె ధన్వి రెండో పుట్టినరోజు వేడుకకు చంద్రబాబు నాయుడు స్వయంగా అక్షింతలు వేసి ఆశీర్వదించారని గుర్తు చేసుకున్నారు.ఏది ఏమైనప్పటికీ మాతృ దేశ రక్షణకు సైనికుడు ఏ విధంగా పనిచేస్తాడో అదేవిధంగా తాను కూడా చంద్రబాబు నాయుడు కోసం తెలుగుదేశం పార్టీ కోసం సైనికుడి మాదిరిగా పని చేస్తున్నానని పేర్కొన్నారు.

**జగన్ పైన ఒక భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, చత్రపతి శివాజీ లాగా దండయాత్ర**

తెలుగు దేశం పార్టీ నాయకులు బోడేపూడి దొరబాబు మాట్లాడుతూ పార్టీ కష్ట కాలంలో ఉత్తరాంధ్ర మరియు రాష్ట్ర నలుమూలా పర్యటించి పార్టీ కోసం ఆయన బి.వి.రామ ఎంతో కృషి చేశారు. జగన్ పైన ఒక భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, చత్రపతి శివాజీ లాగా దండయాత్ర చేశారు. చంద్రబాబు నాయుడు తప్పని సరిగా బి.వి.రామ గుర్తించి ప్రజలకు సేవ చేసేందుకు ఎమ్మెల్సీ లేదా రాష్ట్ర కార్పరేషన్ చైర్మన్ పదవి ఇవ్వవలసిందిగా కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో నాగరాజు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## రాజేంద్రనగర్ లో చీటింగ్ కేసును

# ఛేదించిన పోలీసులు

**శంషాబాద్ మార్చి 07(ప్రజాక్షేత్రం):** నకిలీ పత్రాలు సృష్టించి 600 గజాల ప్లాట్లును 4.26 కోట్లకు అమ్మి మోసం చేసిన కేసును రాజేంద్రనగర్ పోలీసులు ఛేదించారు. 15 మంది నిందితుల్లో ఏడుగురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 1.69 కోట్ల నగదు, 3 కార్లు, 7 సెల్ ఫోన్లు, 4 నకిలీ డాక్యుమెంట్లు, లిస్ట్ స్టాపులు స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ కు తరలించారు. రాజేంద్ర నగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పద్మశ్రీ హైదరాబాద్ సోమాజిగూడ కు చెందిన వినీత చౌదరి అనే మహిళకు 600 గజాల ప్లాట్ ఉంది. ఆమె ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో ఉంటుందన్నారు. ఆమె ప్లాట్ ను కొందరు వ్యక్తులు ఫోర్జరీ చేసి అమ్మినట్లు ఆమెకు తెలియడంతో గత నెలలో రాజేంద్రనగర్ పోలీసులకు ఆమె ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా అందులో 15 మంది నిందితులు కలిసి చేసినట్లు గుర్తించామన్నారు. 15 మందిపై కేసు నమోదు చేసి అందులో నిందితులంతా బండ్లగూడ బోరబండకు చెందినవారే ఉన్నారు. ఈ 15 మంది నిందితులంతా 600 గజాల స్థలానికి నకిలీ పత్రం సృష్టించి ప్లాట్ యజమాని కెనడాలో ఉంటుందని, నకిలీ స్టాంపులు తయారు చేసి మూసాపేట్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ 600 గజాలు ప్లాటును శ్రీనివాస్ రెడ్డి, భరత్ రెడ్డి లకు 4.26 కోట్ల రూపాయలకు విక్రయించి నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించారు. ఏడు మంది నిందితుల్లో ఇమ్మానియేల్, దివాకర్ వర్మ, పాల్సన్ సుభాషిని, నాగేష్ అలియాస్ నాగేశ్వరరావు, పుష్ప కుమారి, చంద్రమోహన్, వల్లి, ఏడుగురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 1.69 కోట్ల నగదు,3 కార్లు, ఏడు సెల్ ఫోన్లు, నాలుగు నకిలీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, నకిలీ స్టాంపులు,3 కిలోల నకిలీ బంగారు బిల్లలు స్వాధీనం చేసుకొని ఏడుగురు నిందితులను రిమాండ్ కు తరలించినట్లు డిసిపి చింతమనేని శ్రీనివాస్ తెలిపారు. ఈ నిందితులపై పీడియాక్టు కూడా ఓపెన్ చేస్తామన్నారు. పరారీలో ఉన్న మరో 8 మంది నిందితులను త్వరలో అరెస్టు చేస్తామన్నారు. ఈ నకిలీ పత్రాలు సృష్టించి పాట్ల రిజిస్ట్రేషన్ చేసిన కేసులో సబ్ రిజిస్టర్ తో పాటు ఆ కార్యాలయంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను కూడా పాత్ర ఉందా అనే కోణంలో కూడా విచారించడం జరుగుతుందని, ఒకవేళ అధికారుల పాత్ర కూడా ఉంటే కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరుగుతుంది అన్నారు. నకిలీ రియల్ ఎస్టేట్ వ్యాపారులతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వారిని నమ్మి ప్లాట్లు కొని మోసపోతున్నారు. ప్లాట్లు కొనాలనుకుంటే సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పూర్తిగా విచారణ చేసుకున్న తర్వాత, వారి ఇంటికి వెళ్లి సరైన పత్రాలను చూసుకొని ప్లాట్లు కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస రావు, సీఐ క్యాస్ట్ తదితరులు పాల్గొన్నారు.

## కేపీహెచ్‌బీలో కారు బీభత్సం.. మద్యం మత్తులో యువతి హల్చల్

**కేపీహెచ్‌బీ మార్చి 07(ప్రజాక్షేత్రం):** హైదరాబాద్ కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్ వద్ద కారు బీభత్సం సృష్టించింది. మద్యం మత్తులో కారు నడిపిన యువతి అదుపుతప్పి కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్ దగ్గర బైక్‌ను ఢీకొట్టింది. రోడ్డు ప్రమాదం చేయడంతో పాటు వాహనదారుడిని యువతులు బెదిరించినట్లు బాధితుడు తెలిపాడు. మద్యం మత్తులో కారులో తిరుగుతూ యువతులు హల్చల్ చేశారు. దీంతో బాధితుడు ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటనాస్థలికి చేరుకున్న ట్రాపిక్ పోలీసులు కారు నడిపిన యువతికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయడంతో రీడింగ్ 212 పాయింట్లుగా నమోదవడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.



## వరంగల్ నూతన పోలీస్ కమిషనర్ గా సన్ ప్రీత్ సింగ్




**నర్సంపేట మార్చి 07(ప్రజాక్షేత్రం):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ గా సన్ ప్రీత్ సింగ్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారిచేసింది. ప్రస్తుతం సూర్యాపేట జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సన్ ప్రీత్ సింగ్ 2011ఐపిఎస్ బ్యాచ్ కు చెందినవారు. 2012 సంవత్సరంలో ములుగు ఏ. ఎస్పీ, వరంగల్ రూరల్ ఓ ఎస్ డి గా పని చేశారు. అనంతరం ఎల్.బి నగర్ డిసిపీ గాను, ఎస్పీగా జగిత్యాల్ లో పనిచేశారు. ప్రస్తుతం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం పోలీస్ కమిషనర్ బదిలీ అయినారు.

## జైకేసారం గ్రామంలో పిల్లాయిపెల్లి పిల్ల కాలువ ద్వారా మర్రి చెరువు నింపాలని, రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి




**చౌటుప్పల్,మార్చి 07(ప్రజాక్షేత్రం):** జైకేసారం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో మర్రిచెరువును పరిశీలించి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పిల్లాయిపెల్లి కాలువ నుండి పిల్ల కాలువ ద్వారా మర్రిచెరువు నింపుతానని హామీ ఇచ్చారని నేటికీ నెరవేర్చకపోవడం శోచనీయమని అన్నారు. వేసవికాలం ప్రారంభం కావడంతో సాగునీరు ఎద్దడితో పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతాంగం దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు.మర్రి చెరువు నింపితే గ్రామంలో మూడు కుంటలు నిండుతాయని అన్నారు.గ్రౌండ్ వాటర్ పెరుగుతుందని బోర్లలో నీళ్లు వస్తాయని అన్నారు ఇప్పటికైనా నీటుపారుదల యంత్రాంగం, స్థానిక ఎమ్మెల్యే స్పందించి మర్రిచెరువులో నీళ్లు నింపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ, పార్టీ గ్రామ కార్యదర్శి పొట్ట శ్రీనివాస్,నాయకులు బోదాసు వెంకటేశం,మాడగోని మారయ్య,పొట్ట సాంబశివులు, బోదాసు నరేష్,దొడ్డి లింగస్వామి,పల్లె శివకుమార్, వనం విజయ్ కుమార్,రాగిరు యాదయ్య,బొడిగె సైదులు, పల్లె అనిల్ కుమార్, రుద్రగోని మధు,శివరాత్రి నరసింహ, రైతులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ బహుకరణ

**తుంగతుర్తి మార్చి 07(ప్రజాక్షేత్రం):** నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో పాఠశాలలో చదువుకున్న 2003 2004 పదవ తరగతి పూర్వ విద్యార్థి పండి నరేష్ (లాయర్) తండ్రి దశరథ శుక్రవారం ప్రస్తుతం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ఫ్యాడ్స్, కం బాక్సులు స్కేల్, పెన్ పెన్సిల్ అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు ఎలాంటి ఒత్తిడి లేకుండా రాసి మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు అలాగే విద్యార్థులు చదువులో అలాగే క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అవరోదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మస్సూద్, హిందీ పండిట్ రమేష్, గ్రామ యువజన



నాయకులు సంపతి నరసయ్య, పంది వేణు, ఎర్ర అశోక్, కొమిరె పవన్, పండి ప్రభాకర్, బోడ బాలు, పండి నరేష్, పరశురాం మురళి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎ.ఎన్ అడ్వకేట్ కార్యాలయం ప్రారంభించిన కార్పొరేటర్ జగన్

**కుత్బుల్లాపూర్ మార్చి 07(ప్రజాక్షేత్రం):** జగద్గిరిగుట్ట పాపిరెడ్డి నగర్ లో అడ్వకేట్స్ ఆమని నరేష్ దంపతులు ఏర్పాటు చేసిన ఏ ఎన్ అడ్వకేట్ నూతన కార్యాలయ పరంబోత్సవానికి జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కె జగన్ ముఖ్య అతిథిగా హాజరై అడ్వకేట్ తో కలిసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ సీనియర్ జర్నలిస్ట్ సుగ్రీవుడు, సీనియర్ జర్నలిస్టులు డప్పు రామస్వామి, తొండ వెంకట్, ఎం హెచ్ డి రాష్ట్ర అధ్యక్షులు మర్మముల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాషాపాక యాదగిరి, దుర్గయ్య, బీసీ సంఘం నాయకులు సుధాకర్, ప్రవీణ్, వేణు, ఉపేందర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.




## స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి ఆశయ సాధన కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాం:దేప శ్యాంసుందర్ ముదిరాజ్

**చౌటుప్పల్,మార్చి 07(ప్రజాక్షేత్రం):** ఈ రోజు దండు మల్కాపుర్ గ్రామంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ హోంమంత్రి వర్యులు అందరి అభిమాన నాయకుడు స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి 25 వర్ధంతి సందర్భంగా మాజీ వార్డు మెంబర్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్యాంసుందర్ మాట్లాడుతూ మాధవన్న ఆశయా సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర హోం మంత్రిగా,వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా,పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారు.ఈ రోజు కి అయన చేసిన అభివృద్ధి పనులు దర్శనమిస్తున్నాయి అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నెల్కికంటి శంకరయ్య,సత్యబోయిన మల్లేష్,గుండ్ల లింగస్వామి,బుర్ర రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## కమిషన్ల దందాపై భగ్గుమన్న కాంట్రాక్టర్లు..

# భట్టి చాంబర్ ముట్టడి!

**హైదరాబాద్ మార్చి 07(ప్రజాక్షేత్రం):** కాంగ్రెస్ ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న బిల్లుల మంజూరు కోసం తమను 20 % కమిషన్లు డిమాండ్ చేస్తున్నారంటూ కాంట్రాక్టర్లు భగ్గుమన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన కాంట్రాక్టర్లు ఏకంగా సచివాలయంలో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఛాంబర్ ముందు ఆందోళనకు దిగారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన 200 మంది కాంట్రాక్టర్లు భట్టి విక్రమార్కను కలిసి తమ సమస్యలను విన్నవించేందుకు సచివాలయానికి వచ్చారు. వారిని ఎస్పీఎఫ్ సెక్యూరిటీ సిబ్బంది. ఆపడంతో భట్టి విక్రమార్క చాంబర్ ముందు వారు నిరసన తెలిపారు. బిల్లులు క్లియర్ కావాలంటే కనీసం 20 శాతం కమిషన్ అడుగుతున్నట్లు ఆరోపించారు. కాంట్రాక్టర్ల ఆందోళనతో అసహనానికి గురైన భట్టి విక్రమార్క సెక్రటేరియట్ నుంచి వెళ్లిపోయారు. సాక్షాత్ రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి చాంబర్ ఎదుటనే కాంట్రాక్టర్లు 20శాతం కమిషన్ల తీరుపై నిరసనలకు దిగిన తీరు ప్రభుత్వంలో ఆలజడి రేపింది. ప్రభుత్వంలో పెచ్చరిల్లిన కమిషన్ రాజ్ సంస్కృతికి ఈ సంఘటన నిదర్శనంగా నిలిచిందంటు ప్రతి పక్షాలు ఆరోపించాయి. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్ఆర్ ట్యాక్స్ పేరిట వసూళ్లు జరుగుతున్నాయని గతంలో లోక్ సభ ఎన్నికల సందర్భంగా ప్రధాని మోడీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఒకటి ఢిల్లీ ఆర్(రాహుల్ గాంధీ) అని..ఇంకోటి తెలంగాణ ఆర్ రేవంత్ రెడ్డి అని మోడీ ఆరోపించారు. అదే రకమైన ఆరోపణలను బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సహా బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావులు సైతం ఆరోపిస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టి కుటుంబ సభ్యులు కూడా కమిషన్లు వసూలు చేస్తున్నారంటూ ప్రతిపక్ష నేతలు బాహటంగా ఆరోపించారు. రేవంత్ బాబా 11 మంది దొంగల పాలన కొనసాగుతుందని ఏలేటి గతంలో ఆరోపించారు. (బి ఆర్ యు) ట్యాక్స్ (భట్టి, రేవంత్, ఉత్తమ్)లతో భారీగా కమిషన్ల దందా సాగుతుందోని ఆయన చేసిన ఆరోపణలు అప్పట్లో చర్చనీయాంశమయ్యాయి. సివిల్ సప్లయ్ టెండర్లు, హెటిరో, అమృత్ టెండర్ల అంశాలను ఏలేటి ప్రస్తావించారు. ఇక కేటీఆర్ సైతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కరప్షన్ పెరిగిపోయిందని పదేపదే ఆరోపిస్తునే ఉన్నారు. వివిధ పనులకు సంబంధించిన బిల్లులు, ఫైళ్లు శాఖల వారిగా పెద్దఎత్తున పెండింగ్ లో ఉండటమే నిదర్శనమని విమర్శించారు.



## ఘనంగా మహిళా దినోత్సవం

**చేవెళ్ల, మార్చి 07(ప్రజాక్షేత్రం):**

విన్నపం ఒక పోరాటం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు కీ ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ హైదరాబాద్. ఆధ్వర్యంలో సన్మానం ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా కంజుమార్ రైట్స్ సెంట్రల్ ఛైర్మెన్ ప్రీతి అండ్ ఇండియన్ రెకరూస్ ఛైర్మెన్ బీమ్ రెడ్డి చేతుల మీద సన్మానం జగింది. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీకూరి లీలావతి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహ్లాలకు ఆర్గానిక్ పాడ్స్ రేషన్ అండ్ స్కూల్స్ అండ్ కాలేజీ పబ్లిక్ ప్లేస్ లో అందించాలి ఉటర్స్ కాన్సర్ వాక్సిన్ నీ ప్రతి అమ్మాయి కీ అందించాలి అని ఫ్యూచర్ లో మహిళల ఆరోగ్యానికి కాపాడాల్సిన భాద్యత ప్రభుత్వానిపై ఉంది, విమెన్ వెల్ఫేర్ ఆర్గనైశాష క మ్మెల్సీ నీ కేటాయించాలి అనీ వీమెన్ డే తరుపున కోరారు. యీ కారిక్రమంలో సీసీఐ ఉపాధక్షురాలు సుప్రభ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.







# అపురూపం ఆ నవ - లావణ్యం


**మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక వ్యాసం**

**తెలంగాణ విశ్వవిద్యాలయ, తెలుగు శాఖ, ఆచార్యురాలు శ్రీమతి కె.లావణ్య మేడం గారు మహిళలలో మణిపూస అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆచార్యురాలిగా, భార్యగా, తల్లిగా, పరిశోధకురాలిగా, విశ్వవిద్యాలయంలో వివిధ హోదాల్లో పని చేసిన అధికారిగా, ఎక్కడ ఒదిగి ఉండాలో ఎక్కడ అణగి ఉండాలో, ఎక్కడ ఎదగ లో ఎ క్కడ ఎక్కడ తగ్గ లో అక్కడ తగ్గి,నెగ్గి, ఎదిగిన అక్షర మూర్తి, మహిళా జాతి ఆణిముత్యం, సున్నిత మనస్కురాలు, సౌమ్యురాలు, విద్యా వంతురాలు, గుణవంతురాలు, అపార మేధావి, జ్ఞాన సంపన్నురాలు, రచయిత్రి, విమర్శకురాలు, కథకులు, నవలకారిని, చెయ్యి తిరిగిన సాహితీ వేత్త. విజ్ఞాన గని, చూపరులకు సాధారణ మహిళగా కనిపించిన, సాక్షాత్ అపార సరస్వతి పుత్రిక, చామన ఛాయా రంగు, బక్క పలచటి మనిషి, నిగర్వి, నిరహంకారి, ఎప్పుడూ నవ్వుతూ పలకరించే కరుణమూర్తి, ఆమెతో రెండు మాటలు కలిపితే చాలు కల్మషం లేని ఆమె అంతరంగం, వేష, భాష, తెలుగుదనం, ఆత్మీయత, అనురాగం, ఆప్యాయత లు ఇట్టే అవగతమవుతాయి. నాకు ఆమెను చూస్తే మా అమ్మ గుర్తుకు వస్తుంటాది. అందుకే నేను ఈ వ్యాసానికి అపురూపం ఆ నవ - లావణ్యం అనే శీర్షిక వచ్చేటట్టు పేరు పెట్టాను. ఆమె పేరులోనే లావణ్యం వుంది. మనిషి లోపల, మనస్సు లోపల, మమత లోపల అడుగడుగునా లాలన తో కూడిన ప్రేమ, లావణ్యలు ఉట్టిపడుతుంటాయి. నేను మొట్టమొదటి సారిగా ఈ అమృత మూర్తిని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మా మిత్రుడి పీ.హెచ్డీ అవార్డు కోసం జరిగిన ముఖా ముఖి పరీక్షలో ఆమెను ఎక్స్టర్నల్ పరీక్షకు రాలిగా నేను చూశాను. ఆనాడే నాకు అనిపించింది, లోతైన విషయ పరిజ్ఞానం, నవ్వుతూ ప్రశ్నించే విధానం, పరీక్షకుడిలో ఆత్మవిశ్వాసాన్ని ప్రోది చేస్తూ ఆమె ప్రశ్నలు అడిగిన విధానం నన్ను బాగా ఆకట్టుకుంది. ఈ అమృతవల్లి ఎవరా? అని నేను ఆరా తీస్తే అప్పుడు నాకు తెలిసింది. ఆమె నడయాడే ఎన్ సైక్లో ఫిడియా అని, అయితే అనతి కాలంలోనే ఈ అమృత మూర్తి తో నాకు విడదీయరాని గురు, శిష్య సంబంధం ఏర్పడుతుందని నేను ఆనాడు ఊహించలేదు. ఈ మధ్య కాలంలోనే అనగా 2024 వ సంవత్సరం డిసెంబర్ 18 నుంచి 24 మధ్య డిగ్రీ లెక్చరర్ లకు సంబంధించిన పునఃశ్చరణ తరగతుల శిబిరాన్ని సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్ తో కలిసి సంయుక్తంగా తెలంగాణ విశ్వవిద్యాలయం , తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ శిబిరానికి ఆమె కన్వీనర్ గా వ్యవహరించారు. నేను ఆ పునఃశ్చరణ తరగతులకు వెళ్లాను. ఆ వారం రోజులపాటు ఈ కరుణామూర్తి కరుణ కటక్షాలు, ఆమె చూపించిన అభిమానం, ప్రేమ, ఆప్యాయత, బాగోగులు, ఆమె మా పట్ల తీసుకున్న శ్రద్ధ నేను మాటల్లో చెప్పా లేను. అందుకొరకే ఈ అమృత మూర్తి గురించి నేను అక్షారీ కరించి వ్యాసం రాయలనుకున్నను. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవమే ఆమెకు సరైన సందర్భమని భావించి నేను ఈ వ్యాసాన్ని ఆమెకు అంకితం చేస్తూ రాస్తున్నాను.**





ఉమ్మడి వరంగల్ జిల్లా, నెక్కొండా మండలం, రెడ్ల వాడ గ్రామానికి చెందిన తల్లి కె .ప్రమీల దేవి, తండ్రి కె . చోక్కా రావు గార్లకు నాలుగవ సంతానంగా జన్మించింది. పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అన్నట్టు, ఆ ఇంటి కల్పవల్లి, ఆ ఇంటి అమృత వల్లి గా మారి, సరస్వతి దేవి కరుణ కటక్షల తో ఏక సంత గ్రహిగా మారి చదువుల తల్లిగా మారిపోయింది. ఇది చూసి మిగిలిన తోబుట్టువు లైన ముగ్గురు అక్కలు తల్లిదండ్రులు సంబరపడ్డారు. బందు గణ మంత వేయి నోళ్ళ పొగిడారు. ఎం.ఏ, తెలుగు, ఎం, పిల్, పి.హెచ్డి, డి.లిట్ లు చదువుకున్నారు. అయితే ప్రస్తుతం మద్రాస్ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ కేంద్రంగా డాక్టర్ ఆఫ్ లిటరేచర్ ను చేస్తున్నారు. డి .లిట్ చేసిన అతి కొద్ది మంది మహిళ మ ణులలో కె .లావణ్య మేడం గారు ఒకరు. ఈమె ప్రత్యేకించి భాషా శాస్త్రం, విమర్శ, సం స్కృతం , పద్య భాగం సాంస్కృతి, మరియు అనువాద, అధ్యయన విభాగాలలో నీష్ణాతురలిగా పేరే న్నికగన్నారు. ప్రస్తుతం ఈ అమృతవల్లి తెలంగాణ విశ్వవిద్యాలయం ,తెలుగు శాఖలో ఆచార్యులుగా పని చేస్తూ , డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ తెలంగాణ విశ్వవిద్యాలయం నిజామబా ద్ లో విధులు నిర్వహిస్తున్నారు. దాదాపు 28 సంవత్సరాల బోధన అనుభవం ఆమె సొంతం. ఇందులో 18 సంవత్సరాల నుండి తన జీవితాన్ని తెలంగాణ విశ్వవిద్యాలయం లో బోధనా మరియు పరిశోధన, సామాజిక, సేవ రంగానికి అంకితం చేస్తూ వస్తూ ఉంది. అంతకుముందు డిగ్రీ కళాశాల లెక్చరర్ గా 5 సంవత్సరాల పాటు సేవలందించింది. అంతకంటే ముందు వరంగల్ జిల్లాలో తెలుగు పండిత్ గా బోధనా రంగంలో చిన్నారి బాలబాలికలకు విశేషమైన సేవలందించారు. ప్రస్తుతం ఆమె కేంద్ర సాహిత్య అకాడమీ లాంగ్వేజెస్ అడ్వైజరీ బోర్డు కు సభ్యురాలిగా వ్యవహరిస్తున్నారు. ఈ గౌరవ హోదా లో ఆమె 2023 నుండి కొనసాగుతున్నారు.2027 వరకు ఈ హోదాలో కొనసాగేటట్టు భారత ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది.




విద్యార్థుల పాలిట కల్ప తరువు ఆమె. తెలంగాణ విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖకు చెందిన పరిశోధక విద్యార్థులే కాక ,ఇతర విశ్వవిద్యాలయాల కు చెందిన అనేకమంది పరిశోధక విద్యార్థులు ఆమె సమక్షంలో, పరిశోధనా రంగంలో పీ.హెచ్.డి పూర్తి చేసుకోవాలని పరితపిస్తూ ఉంటారు. ఇప్పటివరకు ఆమె పర్యవేక్షణ కింద దాదాపు 17 మంది పరిశోధక విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకొని ఉన్నారు. అందులో ఐదుగురు విద్యార్థులకు మాత్రమే డాక్టరేట్ అవార్డు వచ్చింది. మిగిలిన 12 మంది విద్యార్థుల పరిశోధనలను వెన్నంటి, దగ్గరుండి ప్రోత్సహిస్తూ వివిధ దశలలో వున్న పరిశోధక అంశాలను పూర్తి చేయడానికి సిద్ధం చేస్తూ , సంసిద్దులను చేయుచున్నారు. ఆమె తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇప్పటివరకు దాదాపుగా 20 రకాల అడ్మినిస్ట్రేటివ్ పొజిషన్ లలో, వివిధ రకాల హోదాలలో పని చేసి ఉన్నారు. డీన్, డైరెక్టర్ కల్చరల్ ఆక్టివిటీస్ అండ్ స్టూడెంట్ అఫైర్స్, ప్రిన్సిపాల్, హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ తెలుగు, నామినేటెడ్ గవర్నింగ్ బాడీ మెంబర్, లియాసన్ ఆఫీసార్ ఇంప్లీబ్నెట్ , డిపర్ట్మెంటల్ రీసెర్చ్ కమిటీ మెంబర్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, యూనివర్సిటీ వార్డెన్, ఏ ,ఆర్ సి ,మెంబర్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా 2012 నుండి 2017 వరకు బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత డైరెక్టర్ ఆఫ్ ఉమెన్ సెల్, కో - ఆర్డినేటర్ పబ్లికేషన్ సెల్, అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ గా అదనపు బాధ్యతలు కూడా నిర్వహించారు. పరిశోధక రంగంలో ఆమెకు పెట్టింది పేరు. ఇప్పటివరకు దాదాపుగా ఆమె 125 వరకు యు.జి.సి కేర్ లిస్టెడ్ జర్నల్స్ మరియు పేర్ రివ్యూడ్ ఆర్టికల్స్ ను ప్రచూరించరు. దాదాపు ఆమె 15 పుస్తకాలను రాశారు. ఎం.ఏ, తెలుగు , డిగ్రీ , తెలుగు పుస్తకాలను రాసి ఎడిటర్ గా కూడా పబ్లీస్ చేశారు. ఈ విధంగా మరో 13 పుస్తకాలను ఆమె రాశారు . 125 ఆర్టికల్స్ ఈమె రాసిన 28 పుస్తకాలతో కలిపి దాదాపు 153 వరకు ఆణిముత్యాలు లాంటి ఆర్టికల్స్ , పుస్తకాలు తెలుగు సాహిత్యానికి అందించబడ్డయి. ఇప్పటివరకు ఆమె తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలలో కలిపి 7 జాతీయ స్థాయి సదస్సులను నిర్వహించి కన్వీనర్ గా వ్యవహరించారు. డిగ్రీ లెక్చరర్ల పునఃశ్చరణ తరగతుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నేను ఇంతకుముందు చెప్పినట్టుగానే సెంట్రల్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లాంగ్వేజెస్ మైసూర్ వారి తో కలిసి తెలంగాణ విశ్వవిద్యాలయం తెలుగు శాఖను సమన్వయం చేసుకొని ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ విశ్వవిద్యాలయాలు, వివిధ కళాశాలలో దేశవ్యాప్తంగా దాదాపు 66 వరకు అతిథి ఉపన్యాసాలు, ఎక్స్టెన్షన్ లెక్చరర్లు ఇస్తూ దేశం మొత్తం సంచరించరు. అలా సంచరించే సమయంలో అక్కడి ఆహారపు, అలవాట్లు సాంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు ,పద్ధతులు, మొదలైన వాటి మీద పరిశోధనత్మకమైన దృష్టిని పెట్టి వ్యాసాలను విరివిగా రాసేవారు. ఆల్ ఇండియా రేడియో లో 20 వరకు శిక్షణ కార్యక్రమాలను ధారావాహికగా నిర్వహించారు. పైన పేర్కొన్న అన్ని రకాల కార్యక్రమాల సరళి మొత్తం 372 అని ఆమె వినయంగా, వినమ్రంగా తెలియజేస్తున్నారు. కేవలం తెలంగాణ విశ్వవిద్యాలయంలోనే కాక ఆమె సేవా పరిధి దేశంలోని అన్ని ప్రముఖ విద్య సంస్థల్లోకి మళ్ళింది. ఆచార్యురాలిగా ఉండటం వల్ల నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ,లో గౌరవ హోదాలో పనిచేశారు. పాండిచ్చేరి విశ్వవిద్యాలయానికి బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్పర్సన్ గా వ్యవహరించారు. సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్, యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ, బెంగళూరు విశ్వవిద్యాలయానికి, ద్రావిడ విశ్వవిద్యాలయం కుప్పంకు, బనారస్ హిందూ విశ్వవిద్యాలయం - వారణాసికి, ఉస్మానియా విశ్వవిద్యాలయం, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి , పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి, తెలంగాణ విశ్వవిద్యాలయానికి బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్ పర్సన్ గా మరియు బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్ గా కూడా బాధ్యతలు నిర్వహించి ఉన్నారు. దేశంలో తెలుగు శాఖ పీఠం ఎక్కడ ఉంటే అక్కడ బాధ్యతలు నిర్వహించి ఉన్నారు. ఈ గౌరవాన్ని పొందిన అతి కొద్ది మంది ఆ చార్యులలో కె. లావణ్య మేడం గారు ఒకరు.

సాహిత్యం అంటే ఆమెకు మక్కువ ఎక్కువ యువ సాహితీ అనే పేరు మీదు గా 1997లో సాహిత్య విమర్శన వ్యాసాలను మొట్టమొదటిసారిగా రాశారు. 2012వ సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కిరణ్ కుమార్ రెడ్డి గారు తిరుపతిలో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభలలో ,ప్రపంచ తెలుగు మహాసభలు అను పేరు మీద సాహిత్య విమర్శన వ్యాస గ్రంధాన్ని వెలువరించారు. 2013 వ సంవత్సరంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దాని అస్తిత్వ నేపథ్యంలో తెలంగాణ ప్రాంత విశిష్టతను, అస్తిత్వాన్ని తెలిపే కవిత సంకలనాన్ని వెలువరించారు. దాని పేరే జిగర్ 2014వ సంవత్సరంలో ఇంగ్లీష్ ,హిందీ, తెలుగు, ఉర్దూ, భాషలలో వచ్చిన సాహిత్య విమర్శనా వ్యాసాలను క్రోడీకరించి పరిణతి అనే పేరు తో పుస్తకం అచ్చు వేయించారు. 2015 వ సంవత్సరంలో సాహితీ యశస్వి అను పేరుతో సాహిత్య విమర్శన వ్యాసాలను రాసి ఆ పుస్తకాన్ని వెలుగులోకి తీసుకువచ్చారు. 2019వ సంవత్సరంలో కాళోజి - ప్రస్థానం సాహిత్య పరిమళం అనే అంశం పైన సాహిత్య విమర్శన వ్యాసాలు రాసి విమర్శకుల ప్రశంసలను పొందారు. నాకు తెలిసి ఆమెకు కాళోజి అన్నా కాలోజీ నారాయణరావు సాహిత్యము అన్న, వల్లమాలిన ప్రేమాభిమానాలు ఉన్నాయి. స్వతహాగా కాలోజి జిల్లా నే కాబట్టి అక్కడి నుంచే తెలంగాణలో విప్లవ కవులు ఎక్కువగా పుట్టుకొచ్చారు కాబట్టి ఆమెలో కనపడని విప్లవ భావజాలం ప్రోది చేసుకొని ఉంది. సాహిత్యంలో కవులను ఆరాధించే విషయన్ని బట్టి వాళ్లు ఏ ప్రక్రియ ను ఇష్టపడుతున్నారు ఇట్టే పసిగట్టవచ్చు కానీ ఆమె అంతరంగం ఏ సాహిత్య ప్రక్రియకు స్వాగతం పలుకుతుందో ఎవరికి పెద్దగా తెలియదు. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే అన్న విషయాన్ని పాఠకులు గ్రహించాలని నా విజ్ఞప్తి. 2023వ సంవత్సరంలో ఆవో సాకి సామ్లూ రండి కథ విందాం అంటూ కథ సంపుటిని వెలువరించారు. 2006వ సంవత్సరంలో ఆర్య సమాజ సాహిత్యం - మహిళాభ్యుదయం అన్న అంశం పైన మరొక కొత్త పుస్తకాన్ని వెలువరించడం జరిగింది. 2010వ సంవత్సరంలో ముదిగొండ శివప్రసాద్ చారిత్రక నవలాను శీలనం - సమగ్ర పరిశీలన అనే అంశం పైన తాను పరిశోధన చేసిన ఎం.పీల్ సిద్ధాంత వ్యాస గ్రంధాన్ని వెలువరించింది. 2015 వ సంవత్సరంలో మరొక కథ సంపుటి అయిన కందుర్తి కథ పేరు మీద వె లువరించింది. 2017 వ సంవత్సరంలో తన పరిశోధక పి.హెచ్. డి సిద్ధాంత గ్రంథం అయిన వెల్దుర్తి మాణిక్య రావు. పేరుతో మరొక పుస్తకాన్ని సాహిత్య లోకానికి అందించింది. 2018 వ సంవత్సరంలో వ్యాస తోరణం పేరు మీదుగా సాహిత్య విమర్శన వ్యాసాలను రాసింది. 2018 వ సంవత్సరంలో ఇంకొక పుస్తకాన్ని వెలువరించింది. దాని పేరు అక్షర రసాలు ఇందులో అన్ని కూడా సాహిత్య విమర్శన వ్యాసాలు ఉన్నాయి. 2021వ సంవత్సరంలో వ్యాస లావణ్యం అనే పేరు మీద సాహిత్య విమర్శన వ్యాసాలను రాసింది. చివరగా 2022లో అంశువు అన్న పేరుతో ఒక పుస్తకాన్ని వెలువరించింది. దాదాపు ఇప్పటివరకు 15 పుస్తకాలు వెలువరించింది. ఈ పుస్తకాలు వేటికవే సాటి, ఇవన్నీ ముద్రిత పుస్తకాలు అయితే అముద్రిత పుస్తకాలు ఇంకా మూడు వరకు ఉన్నాయని ఆమె చెబుతారు. మిత్రులారా!

ఎందరో ఆచార్యులు పనిచేస్తూ
జీతం కోసం పనిచేస్తూ ఉంటే,
కోసం పనిచేస్తుంటే, కొందరు
పనిచేస్తుంటే,
మన
సాహిత్యం
కోసం

విశ్వవిద్యాలయంలో
ఉన్నారు. కొందరు
కొందరు జీవితం
సమాజం కోసం
మన అమృతవల్లి,
కల్పవల్లి,
కోసం, సమాజం
నిరంతరం పరిశ్రమిస్తు
సాహిత్య సేవ,
సమాజ సేవలలో
తన వంతు కృషిని
సల్పుపుతున్నరు.

**రచన**
**డా.జి. భాస్కర్ యాదవ్**

# నాకేమీ తెలీదు.. ట్రాప్‌లో పడ్డాను



విదేశాల నుంచి బంగారు కడ్డీలను తరలిస్తూ పట్టుబడ్డ కన్నడ నటి రన్యారావు.. తాను అమాయకరాలునని అంటోంది. తాను ట్రాప్ లో పడ్డానని, కావాలని ఇలా అక్రమంగా బంగారు కడ్డీలను తరలించలేదని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్((DRI) అధికారుల ముందు బోరుమంది.

తాను నేరం చేసినట్లు ఒప్పుకుంటూనే, ఇది తాను కావాల్సి చేసిన పని కాదని అధికారుల ముందు చెప్పినట్లు తెలుస్తోంది. డీఆర్ఐ అధికారుల తాజా విచారణలో తాను దుబాయ్ తో పాటు, యూరప్, అమెరికా, మిగతా మిడిల్ ఈస్ట్ దేశాలను తిరిగి వచ్చినట్లు పేర్కొంది.

**గతేడాది కూడా ఇదే తరహాలో,..**

ప్రస్తుత రన్యారావు కేసుకు, గతేడాది చెన్నైలో జరిగిన బంగారం స్మగ్మింగ్ కేసుకు పోలికలు ఉండటంతో ఆ కోణంలో విచారణ ఆరంభించారు అధికారులు. గత సంవత్సరం సాఫ్ట్ వేర్ ఉద్యోగి భార్య 12 కేజీల బంగారాన్ని దుబాయ్ నుంచి తరలిస్తూ అధికారులకు పట్టుబడింది. అయితే తాను ఒక ఫ్రెండ్ వలలో చిక్కుకునే బంగారం స్మగ్మింగ్ చేసినట్లు ఆమె వెల్లడించింది. ఇప్పుడు ఈ కేసును కూడా అదే కోణంలో పరిశీలిస్తున్నారు పోలీసులు. ఇందులో ఎవరు పాత్ర ఉందనే దానిపై ఆరా తీస్తున్నారు. తాను ట్రాప్ లో చిక్కుకునే ఈ కథ నడిపినట్లు ఆమె పేర్కొనడంతో దీని వెనుక ఎవరున్నారు అనే కోణంలో దర్యాప్తు జరుగుతోంది.

# ఆస్తులు అమ్మేస్తున్న ప్రియాంక చోప్రా?



ప్రస్తుతం ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో వస్తున్న #SSMB29 సినిమాలో నటిస్తున్న ప్రియాంక చోప్రా గత కొంత కాలంగా వార్తల్లో నిలుస్తోంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ #SSMB29 ప్రాజెక్ట్ తో తెలుగు సినిమా రంగ ప్రవేశం చేస్తోంది ఆమె. గ్లాబ్ ట్రాటింగ్ మూవీగా ప్రచారం చేస్తున్న ఈ సినిమాలో తన పాత్ర ద్వారా ఆమె అందరి దృష్టిని ఆకర్షించినప్పటికీ ఇప్పుడు ముంబైలోని తన ఆస్తులను అమ్మేస్తూ వార్తల్లో నిలుస్తోంది. అమెరికన్ నిక్ జోనాస్‌ను వివాహం చేసుకున్న తర్వాత, ప్రియాంక లాస్ ఏంజిల్స్‌లో స్థిరపడింది. దీనితో భారతదేశంలో ఆమె రియల్ ఎస్టేట్ పెట్టుబడులు కొన్నింటిని అమ్మకానికి సిద్ధమవుతోంది. ఆమె ముంబైలో అనేక లగ్జరీ అపార్ట్‌మెంట్‌లను విక్రయించిందని తెలుస్తోంది.

ఈ నెలలో మొత్తం ₹13 కోట్ల విలువైన అపార్టుమెంట్లు అమ్మిందని అంటున్నారు. 2000ల ప్రారంభంలో ఆమె బాలీవుడ్ కెరీర్‌లో పీక్స్ లో ఉన్నపుడు ముంబై రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టిన ఈ ఆస్తులు ఇప్పుడు ఆమెకు గణనీయమైన ఆదాయాన్ని సంపాదించి పెట్టాయి. ఇక జనవరి మరియు ఫిబ్రవరి నెలల్లో రాజమౌళి సినిమా కోసం ప్రియాంక చోప్రా కొన్ని డేస్ షూట్ లో పాల్గొంది. అయితే, దర్శకుడు ఆమెను తదుపరి షూటింగ్‌ల కోసం అడిగినప్పుడల్లా ఆమె సెట్స్‌కి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందరికీ తెలిసినట్లుగా, రాజమౌళి సినిమాలు పూర్తి కావడానికి ఒకటి లేదా రెండు సంవత్సరాలు పడుతుంది. కాబట్టి ఆమె హైదరాబాదులోనే కొన్నాళ్ల పాటు ఉండాల్సి ఉంటుంది.

# 'ఎమర్జెన్సీ'ని చెత్తగా తీశారు






కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఎమర్జెన్సీ'. ఆ సినిమాపై తన అభిప్రాయాన్ని తెలియజేశారు నటి, రాజకీయ నాయకురాలు రమ్య. అది ఏమీ బాలేదంటూ విమర్శలు చేశారు. ముఖ్యంగా కంగన మేకింగ్‌ను ఆమె తప్పుపట్టారు."కంగనారనౌత్ మంచి నటి. అందులో ఎలాంటి సందేహం లేదు. ఆమె తెరకెక్కించిన 'ఎమర్జెన్సీ' వీక్షించా. ఆ సినిమాను చెత్తగా తీశారు. అందుకే ప్రేక్షకులు కూడా ఆ చిత్రాన్ని ఏమాత్రం పట్టించుకోలేదు. కంగన గతంలో 'మణికర్ణిక' తెరకెక్కించిన విషయం తెలిసిందే. ఆ సినిమా కంటెంట్ బాగుంది కాబట్టే ప్రేక్షకులు దానిని హిట్ చేశారు" అని బెంగళూరు ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఆమె తెలిపారు.

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జీవితం ఆధారంగా 'ఎమర్జెన్సీ' చిత్రాన్ని రూపొందించారు. ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తూ నిర్మాతగానూ వ్యవహరించిన కంగనా ఇందిరాగాంధీ పాత్రలో నటించారు. జయప్రకాష్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ పాత్రలో శ్రేయస్ తల్పడే కనిపించారు. గతేడాదిలోనే విడుదల కావాల్సిన ఈ సినిమా పలు మార్లు వాయిదా పడింది. సినిమాలో తమని కించపరిచేలా చూపించారంటూ ఓ వర్గం సెన్సార్‌కు లేఖ రాసింది. దీంతో ఈ సినిమాకు సెన్సార్ రావడం ఆలస్యమైంది. ఈ క్రమంలోనే జనవరి 17న ఇది విడుదలై మిశ్రమ స్పందనలకే పరిమితమైంది.

# వెకేషన్లో కొత్త జంట!

నాగచైతన్య, శోభిత వివాహం చేసుకుని ఒక్కటైన సంగతి తెలిసిందే. ఈ జంట ఒకటయ్యాక చాలా మంది వీరిద్దరినీ ఆశీర్వదించగా, మరి కొంత మంది విమర్శించారు కూడా. ఎవరు ఎలాంటి కామెంట్స్ చేసినా పట్టించుకోకుండా వారి జీవితం వారు సాగిస్తూ కపుల్ గోల్స్ అన్నిటినీ అచీవ్ చేసుకునే పనిలో పడ్డారు. ఈ సంవత్సరం జనవరి నుండి ఫిబ్రవరి మొదటి వారం వరకు తన "తండేల్" సినిమా ప్రమోషన్‌లో బిజీగా ఉన్న నాగ చైతన్య ఇటీవలే సుదీర్ఘ సెలవు తీసుకున్నాడు. ఇప్పుడు చైతూ తన భార్య, నటి శోభిత ధూళిపాళ తో కలిసి ఒక ట్రిప్ కి వెళ్ళాడు.

హనీమూన్ కాకుండా వివాహం తర్వాత వారి మొదటి వెకేషన్ ఇదే. వారు డిసెంబర్ 2024 లో వివాహం చేసుకున్నారు. ఆ తరువాత వెకేషన్ కి వెళ్లడం ఇదే మొదటి సారి. ఇక శోభిత తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా "వైబ్స్" పేరుతో ఈరోజు తన వెకేషన్ ట్రిప్ నుండి ఫోటోలను షేర్ చేసింది. ఆమ్స్టర్డామ్, మెక్సికోలోని అనేక రెస్టారెంట్లలో వారు డిన్నర్ మరియు డెజర్ట్ తింటున్నట్లు ఫొటోలలో కనిపిస్తోంది. ఇక ఈ ఫోటో డంప్ లో స్మూతీలను ఆస్వాదించడం నుండి చిట్టి సమోసాల వరకు వారు ఆస్వాదిస్తూ కనిపిస్తున్నారు. ఇక ఇప్పటికే ఈ జంట హైదరాబాద్ కు తిరిగి వచ్చారు. నాగ చైతన్య తన తదుపరి సినిమా గురించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

